RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 342 పేజీలు - 08 శనివారం 01 నవంబర్ 2025

## ఎంపీలో ఆయుర్వేద మందు తాగిన పసికందు మృతి

తొలి అక్షరం/భోపాల్: మధ్యప్రదేశ్‌లోని చిన్నారులను దగ్గు మందులు చిదిమేస్తున్నాయి. కొన్ని వారాల క్రితం కోల్డ్రిఫ్ దగ్గు మందు వల్ల సుమారు 24 మంది బాలలు మరణించినట్లు కేసులు నమోదైన సంగతి తెలిసిందే. తాజాగా ఛింద్వారా జిల్లాలో ఆయుర్వేద మందును తాగిన ఆరు నెలల పసికందు ప్రాణాలు కోల్పోయినట్లు ఆరోపణలు వస్తున్నాయి. తల్లిదండ్రుల ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు.. ముగ్గురు సభ్యులతో దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ మందును అమ్మిన మందుల దుకాణాన్ని తాత్కాలికంగా సీల్ చేశారు.



## వరంగల్ వరద ప్రాంతాల్లో
# సిఎం ఏరియల్ సర్వే

- అధికారుల్లో సమన్వయ లోపం
- వరంగల్ వరదల్లో స్పష్టంగా కనిపించింది
- ఇలాగే వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు
- మొంథా తుఫాన్‌తో 12జిల్లాల్లో ప్రభావం
- పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు
- మృథి చెందిన వారికి 5లక్షల రిహారం
- ఎకరా పంట నష్టానికి 50వేలు చెల్లింపు
- ఇసుకమేటలు తొలగించేందుకు ప్రణాళికలు
- కలెక్టరేట్‌లో అధికారులతో రేవంత్ సమీక్ష



తొలి అక్షరం/హనుమకొండ,అక్టోబర్31: 'మొంథా' తుపాను ప్రభావంతో తెలంగాణలోని 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని, ప్రజాప్రతినిధుల వద్దకు వచ్చిన నివేదికలను కలెక్టర్లకు పంపాలన్నారు. అన్ని నివేదికలు సమీకరించి నిర్ణీత విధానంలో కేంద్రానికి నివేదించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో వరదలపై సీఎం రేవంత్‌రెడ్డి హనుమకొండ కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. తుపాను నష్టాలపై కేంద్ర నిధులు రాబట్టుకోవాల్సి ఉందని, ఈ విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని అధికారులకు సూచించారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. ధనిక రాష్ట్రమని కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వదులుకునే ప్రసక్తే లేదన్నారు. మిగతాది 2లో...




## దేశ ఐక్యత, సమగ్రతను
# కాపాడతా



- ఐక్యతా ప్రతిజ్ఞ చేసిన ప్రధాని మోదీ
- సర్దార్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం
- గుజరాత్‌లోని స్టాట్యూ ఆఫ్ యూనిటీ వద్ద పటేల్‌కు ప్రధాని మోదీ నివాళి

తొలి అక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 31: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని (రాష్ట్రీయ ఏక్తా దివస్) ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మిగతాది 2లో...



## అమెరికా-భారత్ మధ్య
# రక్షణ ఒప్పందం

- ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం
- పదేళ్ల పాటు ఉండే ఒప్పందంపై సంతకం
- రాజ్‌నాథ్‌తో భేటీ కావడం సంతోషంగా ఉందన్న అమెరికా రక్షణ మంత్రి



తొలి అక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 31: అమెరికా, భారత దేశాల మధ్య కీలక రక్షణ ఒప్పందం కుదిరింది. మలేషియాలో ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్‌లు సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక, భద్రత సహకారాన్ని పెంపొందించేందుకు ఉద్దేశించిన ఈ ఒప్పందం పదేళ్ల పాటు కొనసాగనుంది. మిగతాది 2లో...

## హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి పేదలను
# రోడ్డుపాలు చేస్తున్నారు

### జూబ్లీహిల్స్‌లో కేటీఆర్ రోడ్డు షో... కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం

- హిట్లర్ నశించడం చూశామని, కాంగ్రెస్ ఎప్పటి వరకు ఉంటుందో చూస్తామని వ్యాఖ్య
- జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దెబ్బపడితే ఈ ప్రభుత్వం ఎక్కువ రోజులు ఉండదన్న కేటీఆర్

తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్31: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ అభ్యర్థి మాగంటి సునీత తరఫున ఈరోజు రోడ్డు షో నిర్వహించారు. మరో పది రోజుల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఓటింగ్ జరగనున్నందున, ఆయా పార్టీల ప్రచారం ఊపందుకుంది. మిగతాది 2లో...



## క్యాబినేట్ హోదాతో సలహాదారులుగా
### సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావులు


- ఇద్దరికీ క్యాబినేట్ హోదాతో నియామకాలు
- కేబినేట్ కు హాజరయ్యేలా సుదర్శన్‌కు వెసలుబాటు



తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్31: సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. సీనియర్ నేత, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ మిగతాది 2లో...

## భౌతికంగా హాజరుకావాల్సిందే

- వీధి కుక్కల కేసు: రాష్ట్రాల సీఎస్‌లపై సుప్రీంకోర్టు ఆగ్రహం..
- నవంబర్ 3న భౌతికంగా హాజరు కావాలని కఠిన ఆదేశాలు
- వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతించాలన్న విజ్ఞప్తి తిరస్కరణ




2లో.



# మంత్రిగా అజారుద్దీన్

- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్
- సిఎం రేవంత్ , మంత్రులు తదితరుల హాజరు




తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్31: తెలంగాణ మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అజారుద్దీన్‌తో ప్రమాణం చేశారు. అల్లా సాక్షిగా ఇంగ్లీషులో ఆయన ప్రమాణం చేశారు. అంతరం గవర్న్, సిఎంలు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలియచేశారు. మధ్యాహ్నం 12.15గంటల ప్రాంతంలో ప్రమాణ స్వీకారం చేయించారు. కేబినెట్ విస్తరణలో భాగంగా ఆయన ఒక్కరే మంత్రిగా ప్రమాణం చేశారు. మిగతాది 2లో...

## తెలంగాణలో సోలార్ విద్యుత్‌కు నైవేలీ పెట్టుబడులు


- కెసిఆర్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోందని కిషన్ రెడ్డి విమర్శలు



2లో.

## ఆ సంప్రదాయాన్ని బీఆర్ఎస్ తుంగలో తొక్కింది

- : జూబ్లీహిల్స్‌లో రేవంత్ రెడ్డి ప్రచారం
- చనిపోతే పోటీలో నిలబెట్టవద్దనే
- పీజేఆర్ చనిపోతే బీఆర్ఎస్ అభ్యర్థిని నిలబెట్టిందని ఆగ్రహం



తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్31: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వెంగళరావు నగర్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎవరైనా మరణిస్తే వారి స్థానంలో పోటీ పెట్టకూడదనే సంప్రదాయాన్ని బీఆర్ఎస్ పార్టీ తుంగలో తొక్కిందని ఆరోపించారు. మిగతాది 2లో...

# దేశ ఐక్యత, సమగ్రతను కాపాడతా

(మొదటి పేజీ తరువాయి)

గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో నర్మదా నది ఒడ్డున ఉన్న 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' వద్ద సర్దార్ పటేల్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన భారీ పరేడ్, సాంస్కృతిక ప్రదర్శనలు దేశ భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'ఏక్తా శపథ్' (ఐక్యతా ప్రతిజ్ఞ) చేశారు. "దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటానికి నా జీవితాన్ని అంకితం చేస్తానని ఈ రోజు ప్రతిజ్ఞ చేస్తున్నాను. జాతీయ ఐక్యతా స్ఫూర్తితో ఈ ప్రమాణం స్వీకరిస్తున్నాను. దేశ అంతర్గత భద్రతను కాపాడేందుకు కట్టుబడి ఉంటాను" అని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు ఈరోజు ఉదయం 8 గంటల ప్రాంతంలో ప్రధాని మోదీ పటేల్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం అక్కడ నిర్వహించిన 'రాష్ట్రీయ ఏక్తా దివస్ పరేడ్'ను వీక్షించారు. ఈ పరేడ్‌లో బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్ సహా వివిధ రాష్ట్రాల పోలీస్ బలగాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ప్రధాని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పటేల్‌కు నివాళులర్పించారు. "సర్దార్ పటేల్ 150వ జయంతి సందర్భంగా భారత్ ఆయనకు నివాళులర్పిస్తోంది. దేశాన్ని ఏకీకరణ చేయడంలో ఆయన కీలక శక్తిగా నిలిచారు. జాతీయ సమగ్రత, సుపరిపాలన, ప్రజాసేవ పట్ల ఆయనకున్న నిబద్ధత ఎన్నో తరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది" అని మోదీ పేర్కొన్నారు. అనంతరం విడుదల చేసిన వీడియో సందేశంలో భారతదేశ ఏకీకరణ శిల్పిగా పటేల్‌ను అభివర్ణించారు. "భావజాల విభేదాలు ఉన్నవారితో కూడా కలిసి పనిచేసి, ప్రజలను ఏకం చేయడంలో సర్దార్ పటేల్‌కు సాటిలేని సామర్థ్యం ఉంది. ఆయన ప్రతి చిన్న విషయాన్ని గమనించి, దేశ ఐక్యత కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలను భాగస్వాములను చేసి, సంస్థానాలను దేశంలో విలీనం చేసి, భిన్నత్వంలో ఏకత్వం అనే మంత్రాన్ని భారతీయులలో మేల్కొల్పారు" అని ప్రధాని వివరించారు. భారతదేశ ఐక్యత, సమగ్రత, భద్రతను పెంపొందించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న సర్దార్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే.

# మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. నూతన మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకీ ఏ శాఖను కేటాయిస్తారు అనే అంశంపై క్లారిటీ లేదు. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరిగింది. రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఇటీవల ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు. కాగా.. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక ప్రక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపింది. 1963 ఫిబ్రవరి 8న హైదరాబాద్‌లో అజారుద్దీన్ జన్మించారు. అబిడ్స్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. నిజాం కాలేజీలో బీకాం చదివారు. మేనమామ జైనులాబుద్దీన్ స్ఫూర్తితో క్రికెట్ వైపు అడుగులు వేశారు. 1984లో అంతర్జాతీయ క్రికెట్‌లో రంగప్రవేశం చేశారు. అజారుద్దీన్ క్రికెటర్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తొలి మూడు టెస్టుల్లోనూ సెంచరీలతో సంచలనం సృష్టించారు. 1989లో భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా భాధ్యతలు చేపట్టారు. 16 ఏళ్ల క్రికెట్ కెరీర్‌లో 99 టెస్టులు, 334 వన్డేలు ఆడారు. రిటైర్మెంట్ తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. 2009 ఫిబ్రవరి 19న కాంగ్రెస్‌పార్టీలో చేరారు. అదే సంవత్సరం యూపీలోని మొరాదాబాద్ స్థానం నుంచి ఎంపీగా గెలుపొందారు. 2018లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అజారుద్దీన్‌ను నియమించారు.

# వరంగల్ వరద ప్రాంతాల్లో సిఎం ఏరియల్ సర్వే

(మొదటి పేజీ తరువాయి)

ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు అందించాల్సిన ఆర్థిక సాయంపై గతంలో ఇచ్చిన జీవో ప్రకారం.. తాజా వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇళ్లు మునిగిన వారికి రూ.15వేల చొప్పున నష్టపరిహారం చెల్లించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గుడిసెలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎకరా పంట నష్టానికి రూ.10వేలు చొప్పున, ఆవులు, గేదెలు మృత్యువాత పడితే రూ.50వేలు, మేకలు, గొర్రెలకు రూ.5వేలు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వరంగల్ వరద ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించిన సీఎం రేవంత్ సమ్మయ్య నగర్, పోతన నగర్, రంగంపేటలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ.. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా అందించనున్నట్లు ప్రకటించారు. వరద బాధితులకు తక్షణ సాయం కింద రూ. 15 వేలు అందించనున్నట్లు ప్రకటించారు. పంట నష్టం అంచనా వేయాలని.. పంట నష్టం అంచనాలో ప్రజా ప్రతినిధులను తీసుకెళ్లాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణకు కేంద్రం మొండిచేయి చూపితే ఊరుకోమని అన్నారు. పేరుకుపోయిన చెత్తనంతా క్లియర్ చేయాలని.. ఓరుగల్లును త్వరగా పునరుద్ధరించాలని సీఎం రేవంత్ అన్నారు. నాలాలపై అక్రమ నిర్మాణాలు గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశించారు. అన్ని శాఖలతో సమన్వయంగా ముందుకెళ్లాలని.. కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని అన్నారు. బాగా దెబ్బతిన్న ఇందిరమ్మ ఇండ్లకు స్పెషల్ కోటా కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. వరంగల్ నగరంలో చెరువులు నాళాల కబ్జాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కబ్జాదారులు ఎంతటి వారైనా వదలొద్దని హెచ్చరించారు. ఫ్లడ్ వాటర్ మేనేజ్‌మెంట్‌పై ఇరిగేషన్ శాఖ సంసిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు ఇరిగేషన్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం లేక సమస్యలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. చెరువుల ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లోపై లెక్కలు పక్కాగా ఉండాలని ఆదేశించారు. నాళాల కబ్జాపై ఉక్కు పాదం మోపాలని వార్నింగ్ ఇచ్చారు. ఒక్కరితో వందల మంది ఆగం కావద్దని సూచించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక ప్రణాళిక ఉండాలని ఆజ్ఞాపించారు. ఇసుక మేటలు వేసిన పొలాల్లో ఎన్ఆర్ఈజీఎస్ కింద పనులు చేయాలని సూచించారు. ఇండ్లు కోల్పోయిన వాళ్ల లిస్ట్ సిద్ధం చేసి ఇండ్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయ లోపంతోనే ముంపు తీవ్రత పెరిగిందని చెప్పుకొచ్చారు. మరోసారి ఇలాంటి ఘటన జరగకుండా చూసుకోవాలని, వరద ప్రభావంపై పూర్తి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు విజిట్ చేయాలని హుకుం జారీ చేశారు. మొంథా తుఫానుపై ఆస్తి, పంట నష్టం అంచనాలు చేసే సమయంలో ప్రజాప్రతినిధులను తీసుకెళ్లాలని సూచించారు. ఇన్‌చార్జ్ మంత్రులు, కలెక్టర్లతో నివేదికలు తయారుచేయాలని ఆదేశించారు. ప్రాణ నష్టం, పశు సంపద నష్టంపై నివేదికలు తెప్పించాలని ఆజ్ఞాపించారు. తుఫానుకి దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని ఆదేశించారు. క్లౌడ్ బరస్ట్‌లు భవిష్యత్‌లోనూ వస్తాయని తెలిపారు. వర్ష ప్రభావిత సమస్యలను అధిగమించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని దిశానిర్దేశర చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు కేంద్ర నిధులు కూడా తెచ్చుకుందామని తెలిపారు. గతంలో కేంద్ర నిధులు వాడుకోలేదని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతి రూపాయి వచ్చేలా రాష్ట్ర అధికారులు నివేదికలు తయారు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు, కలెక్టర్ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని ఆజ్ఞాపించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ఇస్తున్నామని ప్రకటించారు. పొలాల్లో ఇసుక మేటలు తొలగించేందుకు ఎకరాకు రూ.లక్ష అయినా ఇస్తామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ భవనాలు, రోడ్లు, ఇండ్లు, పంటలు, పశువుల నష్టంపై పూర్తి నివేదిక కావాలని ఆదేశించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేయాలని ఆజ్ఞాపించారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించి కలెక్టర్లకు రిపోర్ట్ ఇవ్వాలని సూచించారు. ప్రతి ఎకరానికి రూ.10 వేల చొప్పున పరిహారం అందజేస్తామని పేర్కొన్నారు. దెబ్బతిన్న ప్రతి ఇంటికీ రూ.15 వేల చొప్పున ఆర్థికసాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇండ్లు మునిగిన వారికి ప్రతీ ఇంటికి రూ.15 వేలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సిఎం వెంట మంత్రి పొంగులేటి, మేయర్ గుండుసుధారాణి తదితరులు ఉన్నారు.

----

# తెలంగాణలో సోలార్ విద్యుత్‌కు నైవేలీ పెట్టుబడులు

## కెసిఆర్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోందని కిషన్ రెడ్డి విమర్శలు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్31:** నైవేలీ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ తెలంగాణలో రూ.10,000 కోట్ల పెట్టుబడులతో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయించి, ఈ పెట్టుబడులకు సహకరించాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యుత్ డిమాండ్ సంవత్సరానికి సగటున 9.8 శాతం పెరుగుతోంది. 2030 నాటికి రాష్ట్రానికి 33,773 మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని చెప్పారు. అయితే, రాష్ట్రంలోని డిస్కంలు (విద్యుత్ పంపిణీ సంస్థలు), పవర్ ప్రొడక్షన్ యూనిట్లు తీవ్ర నష్టాల్లో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం విద్యుత్ సంస్థలను అప్పుల ఊబిలోకి నెట్టిందని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో కొనసాగుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిస్కంలకు రూ.30,000 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కంపెనీకి రూ.42,000 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని, ఈ బకాయిలు చెల్లించకపోవడం వల్లే కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సింగరేణి కార్మికులకు న్యాయం చేయాలంటే ప్రభుత్వం వెంటనే చెల్లింపులు ప్రారంభించాలని కోరారు. రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఆమన మాట్లాడుతూ.. దేశంలో ప్రస్తుతం రికార్డు



స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా 500 గిగావాట్ల ఉత్పత్తిలో 74 శాతం థర్మల్ పవర్ స్టేషన్ల ద్వారా ఉత్పత్తి అవుతోందని చెప్పారు. ప్రస్తుతం విద్యుత్ కేంద్రాల వద్ద 22 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయని వివరించారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కుసుమ్ పథకం ద్వారా రైతులు తమ పొలాల్లోనే సోలార్ పంప్ సెట్లతో విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చని తెలిపారు. అలాగే, గృహ అవసరాల కోసం లక్షలాది కుటుంబాలు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని, ఉత్పత్తి అయిన విద్యుత్‌ను గ్రిడ్ కు అనుసంధానం చేసుకుని, విక్రయించుకునే వీలు కలుగుతుందన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో కనీస మద్దతు ధరను భారీగా పెంచామని, యూరియా వంటి ఎరువుల ధరలు పెరిగినా కూడా సబ్సిడీ ధరకే రైతులకు అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి 450 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లకు అనుమతి ఇచ్చామని, అలాగే 40 వేల సోలార్ రూఫ్‌టాప్ యూనిట్లు కేటాయిస్తున్నట్టు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారని.. ఇందులో 20,000 యూనిట్లు మొదటి విడతలో ఇన్‌స్టాల్ చేస్తామని వివరించారు. రామగుండం ఎన్టీపీసీలో 4,000 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌ను దశలవారీగా నిర్మిస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో రూ.12,000 కోట్లతో నిర్మించిన ప్రాజెక్టును ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023లో ప్రారంభించారని, రెండో విడతలో 3800 మెగావాట్ల ప్రాజెక్టు పనులు కొనసాగు తున్నాయని చెప్పారు. ఇందులో ఉత్పత్తి చేసే విద్యుత్‌లో 80 శాతం తెలంగాణకే కేటాయింపులు ఉన్నాయని తెలిపారు. రామగుండంలో 121 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. రెండేళ్లుగా మైనారిటీలకు అన్యాయం చేసి, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల దృష్ట్యా ఓట్ల కోసం ఆ వర్గానికి చెందిన వ్యక్తికి మంత్రి పదవి ఇస్తున్నారని అన్నారు. అజారుద్దీన్‌పై, మైనారిటీలపై ప్రేమ ఉంటే రెండు సంవత్సరాల క్రితం ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికార దుర్వినియోగంతో ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు.

# క్యాబినేట్ హోదాతో సలహాదారులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆయనకు ఆరు గ్యారంటీల అమలు బాధ్యతలు అప్పగించింది. కేబినెట్ విస్తరణలో చోటు దక్కకపోవడంతో నిరాశ చెందిన సుదర్శన్ రెడ్డికి ఇప్పుడు కీలకమైన బాధ్యత లభించడం, పార్టీ అంతర్గత రాజకీయాల్లో సమతుల్యత సాధించే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు. మంత్రి పదవి ఆశించిన మరో సీనియర్ నేత, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. మొత్తానికి, బుజ్జగింపు చర్యలు సఫలీ కృతమైనట్లు కాంగ్రెస్ భావిస్తోంది. నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అభి వృద్ధి కార్యక్రమాల అమలు సలహాదారుడిగా నియమిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. సుదర్శన్ రెడ్డి కేబినెట్ సమావేశాలకు కూడా ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారు. మంత్రుల నివాస ప్రాంగణంలో ఆయన క్వార్టర్ కేటాయించాలని కూడా ఆదేశాలు జారీ అయ్యాయి. అదే విధంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు పౌరసర ఫరాల కార్పొరేషన్ ఛైర్మన్ పదవిని ప్రభుత్వం అప్పగించింది. ఆయనకు కూడా కేబినెట్ హోదా కల్పిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.

# అమెరికా-భారత్ మధ్య రక్షణ ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా హెగ్సెత్ సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా స్పందిస్తూ, పదేళ్ల రక్షణ ఒప్పందంపై సంతకం చేయడానికి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశం కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇది ఇరు దేశాల రక్షణ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకువెళుతుందని ఆయన అన్నారు. సమన్వయం, సమాచారంతో పాటు సహకారాన్ని మరింతగా పెంచుకుంటామని, తమ రక్షణ సంబంధాలు మరింత బలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# భౌతికంగా హాజరుకావాల్సిందే

## వీధి కుక్కల కేసు: రాష్ట్రాల సీఎస్‌లపై సుప్రీంకోర్టు ఆగ్రహం..

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 31:**
వీధి కుక్కల నియంత్రణ కేసులో పలు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల (సీఎస్‌లు) తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలను పాటించని సీఎస్‌లు నవంబర్ 3న జరిగే విచారణకు భౌతికంగా హాజరు కావాల్సిందేనని స్పష్టం చేసింది. వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతించాలన్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విజ్ఞప్తిని ధర్మాసనం తోసిపుచ్చింది. ఈ కేసుకు సంబంధించి సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా శుక్రవారం జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ముందు ప్రస్తావించారు. సదరు సీఎస్‌లను వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతించాలని కోరారు. దీనిపై ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. "కంప్లయన్స్ అఫిడవిట్ దాఖలు చేయమని మేము ఆదేశిస్తే, వాళ్లు నిద్రపోతున్నారు. కోర్టు ఆదేశాల పట్ల ఏమాత్రం గౌరవం లేదు. సరే, అయితే వాళ్లనే రానివ్వండి" అని జస్టిస్ విక్రమ్ నాథ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

వీధి కుక్కల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై ఆగస్టు 22న ఇచ్చిన ఆదేశాల మేరకు కంప్లయన్స్ అఫిడవిట్లు దాఖలు చేయనందున, పశ్చిమ బెంగాల్, తెలంగాణ మినహా అన్ని రాష్ట్రాల సీఎస్‌లు నవంబర్ 3న తమ ముందు హాజరు కావాలని సుప్రీంకోర్టు అక్టోబర్ 27న ఆదేశించిన విషయం తెలిసిందే. ఆగస్టు 22న సుప్రీంకోర్టు ఈ కేసు పరిధిని ఢిల్లీ-ఎన్‌సీఆర్ నుంచి దేశవ్యాప్తంగా విస్తరించింది. జంతు జనన నియంత్రణ (ఏబీసీ) నిబంధనల అమలుకు అవసరమైన వనరుల (డాగ్ పౌండ్స్, పశువైద్యులు, కుక్కలను పట్టే సిబ్బంది, వాహనాలు, బోనులు) పూర్తి గణాంకాలతో అఫిడవిట్లు దాఖలు చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల మున్సిపల్ అధికారులను ఆదేశించింది. ఏబీసీ నిబంధనలు దేశమంతటా ఒకేలా వర్తిస్తాయని పేర్కొంటూ రాష్ట్రాలను ఈ కేసులో ప్రతివాదులుగా చేర్చింది. ఢిల్లీలో వీధి కుక్కల కాటు వల్ల చిన్నారులు రేబిస్ బారిన పడుతున్నారంటూ వచ్చిన మీడియా కథనాల ఆధారంగా సుప్రీంకోర్టు జూలై 28న ఈ కేసును సుమోటోగా స్వీకరించి విచారణ జరుపుతోంది.

# ఆ సంప్రదాయాన్ని బీఆర్ఎస్ తుంగలో తొక్కింది

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీని ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు. గతంలో పీజేఆర్ మరణించినప్పుడు బీఆర్ఎస్ దుర్మార్గంగా వారి అభ్యర్థిని నిలబెట్టిందని మండిపడ్డారు. నగరానికి గోదావరి నీళ్లు తెచ్చిన ఘనత పీజేఆర్‌దేనని కొనియాడారు. అలాంటి పీజేఆర్‌పై పోటీకి దింపిన బీఆర్ఎస్‌కు సానుభూతి ఓట్లు అడిగే హక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంటోన్మెంట్‌లో కూడా సెంటిమెంట్‌ను నమ్ముకున్నారని ఆరోపించారు.

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలది ఫెవికాల్ బంధమని ఎద్దేవా చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అవయవదానం చేసి బీజేపీని గెలిపించిందని వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా ఈ ప్రాంతానికి వచ్చారా అని నిలదీశారు. ఓట్ల కోసం బీఆర్ఎస్ నాయకులు వస్తే వారికి వాతలు పెట్టాలని ఓటర్లకు సూచించారు. నవీన్‌ను గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని హామీ ఇచ్చారు.

# హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి పేదలను రోడ్డుపాలు చేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలో కేటీఆర్ షేక్‌పేట డివిజన్‌లో ప్రచారం చేశారు. ఓయూ కాలనీ మీదుగా వినోభానగర్ వరకు రోడ్డు షో కొనసాగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, హిట్లర్ నశించడాన్ని చూశామని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నాళ్లు ఉంటుందో చూస్తామని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని, ఒకవేళ ఓటమి ఎదురైతే ఈ ప్రభుత్వం ఎక్కువ రోజులు నిలబడదని అన్నారు. ఇందిరమ్మ రాజ్యమంటే హైడ్రా పేరుతో నిరుపేదల ఇళ్లు కూల్చడమా అని ప్రశ్నించారు. ఒకప్పుడు ఇందిరమ్మ పేదరికాన్ని నిర్మూలించాలని నినదిస్తే, ఇప్పుడు రేవంత్ రెడ్డి పేదోళ్లను రోడ్డున పడేస్తున్నారని విమర్శించారు.

మాగంటి సునీత మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఒక కుటుంబమని గోపీనాథ్ చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. ఆయన మహిళలకు అండగా ఉంటూ సమస్యలు పరిష్కరించేవారని అన్నారు. కష్ట సమయాల్లో ప్రజలకు అండగా నిలబడ్డారని తెలిపారు. ఎవరికీ భయపడవద్దని, ప్రజలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు

# ఇందిర, పటేల్లకు సిఎం రేవంత్ నివాళి

**తొలి అక్షరం/హన్మకొండ,అక్టోబర్31:** మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి, మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి,మంత్రులు ఘనంగా నివాళి అర్పించారు. హన్మకొండ జిల్లా కలెక్టరేట్ లో ఆ మహనీయుల చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్ చెల్లించాలని ఎమ్మెల్యే క్యాంప్‌ను ముట్టడించిన ఏబీవీపీ నేతలు

- ఏబీవీపీ నేతల నిరసనతో...అక్రమ అరెస్టులు
- అక్రమ అరెస్టులతో తమ ఉద్యమాన్ని ఆపలేరు. ఏబీవీపీ నేతలు




**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 31:** షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద శుక్రవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో ఫీజు రియంబర్స్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని నిరసన వ్యక్తం చేస్తూ విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా శంషాబాద్ జిల్లా కన్వీనర్ ధార పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా 8,500 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. రెండు సంవత్సరాలు గడిచినా ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. షాద్ నగర్ కార్యదర్శి పాత్లావత్ నవీన్ నాయక్ మాట్లాడుతూ...స్కాలర్‌షిప్ ప్రభుత్వ బిక్ష కాదు, ఇది విద్యార్థుల హక్కు. ఈ హక్కును కాదనడం ప్రభుత్వ తీరును ప్రతిబింబిస్తోందన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే మరోసారి ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఇక మరోవైపు ఏబీవీపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట విద్యార్థులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ...ఫీజు బకాయిలు చెల్లించమంటే విద్యార్థులపై అక్రమ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి అవమానం. ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును చీకటిలోకి నెట్టివేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 8,500 కోట్ల బకాయిలు విడుదల చేయక ఆలస్యం చేస్తున్న ప్రభుత్వాన్ని గట్టిగా తప్పుబట్టారు. ప్రజా పాలనలో నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా పోయిందా? విద్యార్థుల జీవితాలతో ఆటలాడితే తీవ్రమైన పరిణామాలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులపై నిర్లక్ష్య వైఖరిని విరమించి, స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చందు, విజయ్, రామ్, చరణ్, భరత్, సాయి, రిషిత, నిఖిత, జశ్వంత్, సంతోష్, రమేష్, రాజేందర్, మనోజ్, పవన్ కళ్యాణ్, కోమల్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## తాళ్ళ సింగారంలో మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు31:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తాళ్ళ సింగారం గ్రామంలో మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది మ. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ పాల్గొన్నవారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కృష్ణ,గ్రామ ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం ,ఎస్సీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదరి నరసింహ ,మాజీ ఎంపిటిసి మండారి మార్కు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇప్ప వెంకటేశం ,దొనకొండ బాలయ్య, సుక్క కృష్ణ ,దొరకొండ పెంటయ్య, సుక్క రామచంద్రం ,దొనకొండ సంజీవ్ ,సుంకర బోని రాందాస్, దొనకొండ శీను, పష్టం నరసింహ, బొంగు లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిర గాంధీ వర్ధంతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 31:** విప్లవాత్మకమైన సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన దార్శనికురాలు,తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగాయాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు వద్ద గల ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం,పిఎసీఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కూరెళ్ళ అనిల్,బూత్ ఎన్రోలర్స్ రంగ స్వామి,మురారిశెట్టి మల్లేశం,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్,ఎన్ఎస్యూఐ పట్టణ అధ్యక్షులు లోడి మహేష్,కాంగ్రెస్ నాయకులు దేవరకొండ శ్రీను, కొండపల్లి ముత్యాలు,దిగోజు శ్రీనివాస చారి,ఎడ్ల మోహన్ రెడ్డి, ఎండీ జహంగీర్, పరకాల భాస్కర్, మోలుగు ఉపేందర్,ఎండీ అఫ్జల్, సూరారం రాము,మొలుగూరి సత్యనారాయణ,బోడ శ్రీను,కోరే కనకయ్య, మల్లం రమేష్, కానుకుంట్ల మహేష్,బూడిద శేఖర్,వేముల అశోక్,గడ్డం వెంకన్న,కొండపల్లి సాంబ,గడ్డం హరీష్,రాచమల్ల ప్రసాద్,దిగోజు భరత్,బత్తిని సాయి కిరణ్,రచ్చ గౌతమ్,తదితరులు పాల్గొన్నారు.

## లింగ సమానత్వంపైన అవగాహన కార్యక్రమం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 31:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాయిపల్లి గ్రామంలో శుక్రవారం రోజున బోస్కో సేవా కేంద్రం హైదరాబాద్ వారి సౌజన్యంతో వారి ఆదేశానుసారం నీడ్స్ మంచి పరిసరాల విద్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలపై లింగ సమానత్వంపై పురుషులకు అవగాహన కల్పించడం జరిగింది. నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ మహిళలు మరియు బాలికల జీవితాల యొక్క అసలైన లింగ సమానత్వం అసమానతలు అంతం చేయడం మహిళలు మరియు బాలికల జీవితాలపై హింసను తొలగించడం బలవంతపు వివాహాలు తొలగించడం అన్నారు. లింగ సమానత్వం కోసం విద్య వైద్యం ఆర్థిక వ్యవస్థతో రాజకీయంలో కూడా ముందు ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో 33 మంది పురుషులు పాల్గొన్నారు. గాజుల సిద్ధి రాములు,వాకిటి అంజిరెడ్డి,సుధగాని శ్రీను,జెట్టా పాండు,బి నరేష్ ,జెట్టా శ్రీశైలం ,బి రామ నర్సయ్య ,ముద్దసాని శ్రీను,భువనగిరి బ్రహ్మాచారి, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం

**టిడబ్ల్యూజేఎఫ్ షాద్ నగర్ డివిజన్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్**

**సీనియర్ జర్నలిస్ట్ కేపీని మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు**

**షాద్ నగర్ టిడబ్ల్యూజెఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ఎంపిక**

**షాద్ నగర్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులుగా ఆంజనేయులు గౌడ్, సాయి కుమార్ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 31:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ షాద్ నగర్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. షాద్ నగర్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా ఆంజనేలు గౌడ్ ( ప్రైమ్ 9), ప్రధాన కార్యదర్శిగా సాయినాథ్ రెడ్డి (ఆర్ టీవీ), ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, ఖాజాషోయెల్, గౌరవ అధ్యక్షులుగా రాజేష్ ( రాజ్ న్యూస్), కోశాధికారులుగా వానరసి జగన్, కృష్ణ, రియాజ్ లు, సహాయ కార్యదర్శులు గా ఆవుల రమేష్ , విష్ణు, షకీల్, రవితేజ, సలహాదారులుగా మొయిజ్ , మచ్చేందర్, కార్యవర్గ సభ్యులుగా శ్రీకాంత్, మాజీద్, గిరిబాబు, మల్లేష్, మురళి, ఇక్బాల్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీకి టిడబ్లుజెఫ్ రాష్ట్ర నాయకులు సీనియర్ జర్నలిస్ట్ ఖాజపాష (కేపి), అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, ఎండి సలీంలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యవహరిస్తుందని అన్నారు. జర్నలిస్టులకు అండగా నిలబడతావని అన్నారు. ఐక్యతతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎలక్ట్రానిక్ మీడియా అభివృద్ధికి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని తెలిపారు.


# బర్క కృష్ణకు తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్ పదవి వచ్చినందుకు షాద్ నగర్ బీసీ సేన ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం

**జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్**




**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 31:** తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ ఆర్. కృష్ణయ్య, జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణని తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్‌గా నియమించారు. ఈ నియామకాన్ని పురస్కరించుకుని, షాద్‌నగర్ బీసీ సేన ఆధ్వర్యంలో ఏబీ కాంప్లెక్స్‌లో ఘన సత్కార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు భారీగా హాజరై కొత్తగా నియమితులైన బర్క కృష్ణ గారికి హార్థిక అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు. తన ప్రసంగంలో బర్క కృష్ణ గారు మాట్లాడుతూ,"నా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్యకు హృదయపూర్వక ధన్యవాదాలు. బీసీ వర్గాల హక్కులు, 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు అవిశ్రాంతంగా పోరాటం చేస్తాం. అన్ని కులాలు, వర్గాలు, రాజకీయ పార్టీలను కలుపుకొని బీసీల అభ్యున్నతికి కృషి చేస్తాం. బీసీలకు అందాల్సిన ప్రతి సంక్షేమ ఫలాన్ని అందించేందుకు ముందుండి నడుస్తాను. బీసీల సంపూర్ణ అభివృద్ధే నా ధ్యేయం, వారి రాజకీయ సాధికారత దిశగా అన్ని వర్గాలను ఒకే తాటిపైకి తీసుకువెళ్తాను" అని పేర్కొన్నారు. నియోజకవర్గ అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప, మహిళా అధ్యక్షురాలు భాస వరలక్ష్మి, యువజన అధ్యక్షులు పాలది శ్రీనివాస్, కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షురాలు జక్కుల జలజ, ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్, కాటం శ్రీనివాస్ గౌడ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు సౌజన్య, భూషణ్ నరేష్, ప్రచార కార్యదర్శి మమత, కార్యదర్శి ఏలూరు వసంత, టౌన్ ఉపాధ్యక్షురాలు బాలమణి, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షురాలు సింధూర, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ నర్సింలు, ఉపాధ్యక్షులు గడ్డమీద రమేష్, మండల అధ్యక్షులు బోయచెన్నయ్య (చౌదర్ గూడా), రమేష్ (కొందూర్), మహేందర్ చారి (షాబాద్), సీనియర్ నాయకులు దయాకర చారి బి. మల్లేష్, ప్రభాకర్ చారి, డి. శ్రీశైలం యాదవ్, కే. రాము, సురేందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చొరవతో మరోసారి సీఎం సహాయనిధి చెక్కు అందజేత



BEERLA ILAIAH B.A.
M.L.A, 97 - Alair Assembly Constituency
GOVERNMENT WHIP
Telangana Legislative Assembly

Residence:
3-155/1, Sriram Nagar,
Yadagirigutta - 508 115,
Dist. Yadadri Bhongir
M : +91 9866652347
E-mail: beerlailaiah@gmail.com

Token No. 13165/TLOC/2025

Sri A. Revanth Reddy Garu,
Hon'ble Chief Minister,
Govt. of Telangana State,
Hyderabad.

Lr. No: 54/Govt.Whip/97-AAC/LOC/2025, Dated: 28.10.2025

Respected Sir,

I am here with submitting the Medical Estimate of **Mr/Mrs Panuganti Bala Gangadhar** s/o. Bhadraiah wherein he/she has requested for sanction of **Letter of Credit (LOC)** from CM Relief fund as he/she has to undergo treatment and the details are as follows:

| | | | |
|---|---|---|---|
| 1. | Name of the Patient/Beneficiary | : | PANUGANTI BALA GANGADHAR |
| 2. | Father/Husband Name | : | BHADRAIAH |
| 3. | Age | : | 47 Years |
| 4. | Address | : | #9-103, Athmakur(v)(m), Yadadri Bhuvanagiri(d) |
| 5. | Name of the Disease | : | Anti Musle Mysthenia Graves |
| 6. | Name of the Hospital | : | NIZAM'S INSTITUTE OF MEDICAL SCIENCES-PANJAGUTTA |
| 7. | Estimated Amount | : | Rs. 5,00,000/- (Rupees Five lakh Only). |

Therefore, I humbly request the Hon'ble Chief Minister, Government of Telangana, Hyderabad to kindly sanction the maximum amount from the CM Relief Fund at an early date and do the needful.

Thanking you Sir,

Yours Sincerely,

(BEERLA ILAIAH)

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 31:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన పానుగంటి బాల గంగాధర్ (గంగాధర్ పంతులు)అనారోగ్యంతో బాధపడుతూ అత్యవసర వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేశారు. ఇప్పటికే తొలి విడతగా చెక్కు రూ:5,00,000 అందజేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,మరోసారి గంగాధర్ పరిస్థితిని గమనించి రూ: 5,00,000 (ఐదు లక్షల రూపాయలు) మంజూరు చేయించేందుకు ప్రత్యేకంగా చొరవ తోసుకొని శుక్రవారం రోజు ఆయన గంగాధర్ కుటుంబానికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ "పేద, మధ్య తరగతి ప్రజలకు భరోసా కలిగించే మానవతా విలువల పాలన మా లక్ష్యం. ఆరోగ్య సమస్యల వల్ల ఎవరూ అప్పుల బారిన పడకుండా ప్రభుత్వం అండగా ఉంటుంది." అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గుండెగాని ఐలయ్య పాల్గొన్నారు. గంగాధర్ కుటుంబ సభ్యులు చెక్కు మంజూరు చేయడంలో సహకరించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి,యాస లక్ష్మారెడ్డికి, జన్నాయికోడె నగేష్ కి,పోతగాని మల్లేశంకి,గుండెగాని ఐలయ్యకి,మరియు కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికీ గంగాధర్ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకుంటా...

**- తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలి**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 31:** పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగాఆదుకుంటుందని శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ భరోసా ఇచ్చారు. శుక్రవారం పురపాలక సంఘ పరిధిలోని ఏటిగడ్డతండా సమీపంలో ఉన్న మున్నేరు వాగు వద్ద మొంథ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న రోడ్డు, పంటలను, కూలిన విద్యుత్ స్తంభాలు, శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ వరద ప్రభావంతో వరి పొలాల్లోకి పూర్తిక ఇసుక మేటలు వేయడంతో తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అక్కడి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రజల భద్రత దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శాసన సభ్యుల వెంట జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు ,తదితరులు ఉన్నారు.

## ఆటో కార్మికుడు కడెం నర్సింహులు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఉప సర్పంచ్- పల్లెపాటి మధవులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 31:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో ఆటో కార్మికుడు కడెం నర్సింహులు మొన్న అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి 50కేజీ బియ్యం ఇవ్వడం జరిగింది. పిత్రు శోకంలో ఉన్న కడెం శ్రీధర్ ను ఓదార్చి అండగా ఉంటామని మాజీ ఉపసర్పంచ్ పల్లెపాటి మధవులు అన్నారు. వారి వెంట సీనియర్ నాయకులు పిట్టల ఆంజనేయులు, కర్రె చంద్రశేఖర్, పుచ్చుల రాములు, కొండం శ్రీకాంత్ ,దుద్దూరు రాజు , పల్లేపాటి రాజు , పెద్దమ్మల బాలయ్య,చిన్నోల స్వామి, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఐక్యత దినోత్సవం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 31:** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి (రాష్ట్రీయ ఏక్తా దివాస్ ) ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆలేరు పట్టణ కమిటీ భారతరత్న, భారత తొలి ఉప ప్రధాని భారత తొలి హోం శాఖ మాత్యులు సర్దార్ వల్లభాయ్ పటేల్ (ఉక్కుమనిషి )జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షులు నందగంగేష్ ,పట్టణ ప్రధాన కార్యదర్శిలు సుంకరి సృజన్ కుమార్ గౌడ్ ,ఎలగల వెంకటేష్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కంతుల శంకర్ , జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ, కిసాన్ మోర్చాపట్టణ అధ్యక్షులు పూల హనుమంతు,పట్టణ ఉపాధ్యక్షుడు సుక్క రాజు, సీనియర్ నాయకులు కళ్ళెం రాజు గౌడ్,ఓబీసీ పట్టణ అధ్యక్షుడు ఎగ్గిడి సంపత్, 187 బూత్ అధ్యక్షుడు గుర్రం నరసింహ,శక్తి కేంద్రం ఇన్చార్జులు పత్తి రాములు,కుడికాల మురళి, బహదూర్ పేట బూతు అధ్యక్షుడు కొమరయ్య ,కటకం వెంకటేష్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి

### - డిల్లిలోని ఇందిరాగాంధీ గాట్ వద్ద నివాళులు అర్పించిన పిఎసీఎస్ చైర్మన్లు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 31:** భారతదేశం మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రోజు ఢిల్లీలోని ఇందిరాగాంధీ గాట్ వద్ద నల్లగొండ పిఏసీఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు,యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల పిఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డిలు పూలతోని ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

## మాగంటి సునీతకు భారీ మెజార్టీ ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యేలు ప్రచారం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 31:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరబండ డివిజన్లో సైడ్ త్రీ ఏరియాలో హైటెక్ హెూటల్లో చాయ్ బిస్కెట్ కార్యక్రమాలలో ఏరియా బూత్ స్థాయి మరియు ఓటర్స్ తో మాగంటి సునీతకి భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించాలని కోరిన ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి,తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ106వ ఆవిర్భావ దినోత్సవం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 31:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండావిష్కరణ చేసిన ఏఐటీయూసీ మండల ఇన్చార్జ్ చిలువేరు అంజయ్య, సీపీఐ పార్టీజిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్,సిపిఐ, ఎఐటియుసి నాయకులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 31:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శుక్రవారం రోజున భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్,జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండారు సత్యనారాయణ, భూతు అధ్యక్షులు లోడి వెంకటయ్య,బిజెపి నాయకులు పరకాల రాంబాబు,గడ్డం స్వామి, బీజేవైఎం జిల్లా నాయకులు మజ్జిగ నరేష్,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి లోడి మహేష్, బొజ్జ పవన్,తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమం

● ముఖ్య అతిథిగా ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పరసన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 31:** భారతదేశ తొలి మహిళా ప్రధాన మంత్రి ఉక్కు మహిళా స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా వారి త్యాగాలను స్మరించుకుంటూ వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించటం జరిగింది. అనంతరం పండ్లు పంపిణీ చెయ్యటం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి విచేశారు.మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మమత మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జీవిలికపల్లి శ్రీనివాస్,బీసీ సెల్ జిల్లా కోర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య,తుర్కపల్లి మాజీ సర్పంచ్ సోమల్ల వెంకటేష్,మండల ఎస్సీ సెల్ నాయకులు సోన్నాయిల రఘు,మండల బీసీ సెల్ నాయకులు రామగోని వెంకటేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు పసుల సతీష్,ఇందిరానగర్ కనకయ్య,రాజాలు,హన్మంత్ నాయక్,బాలునాయక్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పలుగుల జనార్దన్,వాసాలమర్రి మాజీ ఉపసర్పంచ్ పలుగుల శ్రీనివాస్, అమరేందర్,చాడ కర్ణాకర్ రెడ్డి, బోయిని కొండల్,రత్నాల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అవేర్నెస్ వీక్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 31:** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రారంభమైన విజిలెన్స్ అవేర్నెస్ వీక్ సందర్భంగా భువనగిరిలోని భాగయత్ పాఠశాలలో "విజిలెన్స్ అండ్ షేర్డ్ రెస్పాన్స్బిలిటీ" అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ సి జి ఎస్ టి అసిస్టెంట్ కమిషనర్ కోసంగి శ్రీనివాస్ ఐఆర్ఎస్ ముఖ్య అతిధిగా హాజరై,పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి సిజిఎస్టి రేంజ్ అధికారి జయప్రకాశ్,ఉప్పల్ డివిజన్ సూపరింటెండెంట్లు తాతికొండ శ్రీనివాస్ రావు,కె. శ్రీధర్,భువనగిరి సిజిఎస్టి ఇన్స్పెక్టర్ భినయ్, టిటిపిఏ మాజి సంయుక్త కార్యదర్శి,స్థానిక ఆడిటర్ గార్లపాటి నాగరాజు,భాగయత్ స్కూల్ హెడ్మాస్టర్ సత్యనారాయణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ప్రెస్క్లబ్ అధ్యక్షుడిగా రెండోసారి శ్రీగిరి విజయకుమార్ రెడ్డి

### సన్మానించిన సీనియర్ జర్నలిస్టులు మోత్కూర్ మండల బిజెపి నాయకులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 31:** హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీగిరి విజయకుమార్ రెడ్డిని శుక్రవారం రోజు బోడుప్పల్లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్టు బి వెంకటేశ్వర్లు,పిశాటి జంగారెడ్డి, తెలంగాణ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు,బిజెపి జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి,ఎన్ఆర్ఐ బీమిడీ తిరుమలరెడ్డి,పబ్బు కృష్ణ, సీనియర్ జర్నలిస్ట్ మోత్కూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గుదే మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులకు బీర్ల ఫౌండేషన్ బియ్యం అందచేత

### బీర్ల ఫౌండేషన్ చైర్పరసన్ బీర్ల అనిత ఐలయ్యల సహాకారంతో...


**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 31:** బోడపట్ల మల్లమ్మ మరియు జూకాంటి కిష్టయ్యలు ఇటీవల అనారోగ్యంతో చనిపోవడం జరిగింది.ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సూచనలతో బీర్ల ఫౌండేషన్ చైర్పరసన్ బీర్ల అనిత చనిపోయిన ప్రతి కుటుంబానికి 50 కిలోల బియ్యం బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఏ ఎజాస్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎగ్గిడి శ్రీశైలం , ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లెల శ్రీకాంత్ , కల్వకుంట్ల లోకేష్,జూకంటి సంపత్,జేట్ట సిద్దులు,మల్ రెడ్డి వెంకట్ రెడ్డి,కొన్నే మల్లేష్,సుక్క రామస్వామి,సుధాకర్,ఏగ్గిడి ఉప్పలయ్య,7 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాసుల భాస్కర్,ఎండీ జావిద్,పాము శివ,వెళ్ళ నవీన్ , ఏగ్గిడి ప్రవీణ్,కంకల బాలరాజు , రేగు ఉపేందర్,సాగర్,కంకల లింగుస్వామి,తదితరులు పాల్గొన్నారు.





## నూతన వదువరులను ఆశీర్వదించిన నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాదవరెడ్డి

● మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్



**తొలిఅక్షరం/నెక్కొండ అక్టోబర్ 31:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ వాస్తవ్యులు బండ సుజాత -రంజన్ రెడ్డి ల ప్రధమ పుత్రుడు బండ అఖిల్ రెడ్డి- సాహితి రెడ్డి ల వివాహ వేడుకకి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన నర్సంపేట నియోజకవర్గశాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పెండం రామానంద్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, ఏఐసీసీ ఎస్సీ సెల్ నేషనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, రిటర్డ్ కరెంట్ ఏ ఈ చల్లా రాగోతంరెడ్డి, చల్లా పాపి రెడ్డి, మేరుగు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు



**తొలిఅక్షరం/నెక్కొండ అక్టోబర్ 31:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్.మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, మండల కోశాధికారి కెవి సుబ్బారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్,ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లురావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెరాబోయిన రమేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు సింగం ప్రశాంత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంటుపల్లి ప్రభాకర్ రావు, చల్లా పాపి రెడ్డి,మువ్వ వెంకటేశ్వర్ రెడ్డి,మైనారిటీ నాయకులు మహమ్మద్ అన్వర్ మహమ్మద్,ఆఫ్జల్ ఇదునూరి ప్రభాకర్,రామరావు రాము,తాళ్లపెల్లి భాస్కర్ గౌడ్,ముసిన సారయ్య,రెడ్లవాడ గ్రామ పార్టీ అధ్యక్షులు రావుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో యాసం లావణ్యతో నూరు వరాల పూలద మొక్క నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య





**తొలిఅక్షరం/నెక్కొండ అక్టోబర్ 31:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణంలో నూతనంగా విచ్చేసిన ఎంపీడీవో యాసం లావణ్య తో వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య నూరు వరాల పూల మొక్కను నాటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలన్నారు. నాటిన ఈ మొక్క ఎదిగి పూలు ఇంకా వికసించి మంచి వాతావరణం అందించాలని,భగవంతుని వేడుకొని వన ప్రేమికుడు సమ్మయ్య ఎంపీడీవో లావణ్య కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ. జాకోబ్ సూపర్డెంట్. దయాకర్, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం (2k రన్ ) నిర్వహణ.

### పాల్గొన్న జిల్లా ఎస్పి, విద్యార్థులు, యువత, పోలీస్ అధికారులు, సిబ్బంది






**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 31 :** సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో "రన్ ఫర్ యూనిటీ" (2k రన్) కార్యక్రమం ను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి., ఐపిఎస్ జెండా ఊపి ప్రారంభించారు. అట్టి 2k రన్ లో విద్యార్థులు,యువత పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి జిల్లా ఎస్పీ కూడా పాల్గొన్నారు. ఇట్టి 2k రన్ కార్యక్రమం జీవంతరావుపల్లి క్రాస్ నుండి మొదలై బండారుపల్లి క్రాస్ రోడ్డు మీదగా కోర్టు కాంప్లెక్స్ వరకు వెళ్ళి తిరిగి బండారుపల్లి క్రాస్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ం ఈరోజు సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దీని ద్వారా సర్ధార్ వల్లభాయ్ పటేల్ గారికి ఘనమైన నివాళి అర్పిస్తున్నట్లు తెలియచేశారు. దేశ ఐక్యత, మరియు సమగ్రతకు సర్ధార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, విలువలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఈకార్యక్రమంలో ములుగు సీఐ సురేష్, ములుగు ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వరరావు , వెంకటాపూర్ ఎస్హెచ్ఓ రాజు, ఎస్.ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు,యువత పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్‌కు నిండా మునిగిన రైతన్నలు





**తొలిఅక్షరం/నెక్కొండ అక్టోబర్ 31:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కొర్పోల్ గ్రామంలో మొంథా తుఫాన్ 24 గంటల అకాల వర్షానికి నేల పాలైన నోట్లోకి వచ్చిన వరి ధాన్యం రైతన్న ఆరుగాల కష్టం చేసి పెట్టుబడి పెట్టి తీరా పంట కోసే సమయానికి నేల రాలిపోయిన బియ్యం గింజలు దేశానికి అన్నం పెట్టె రైతన్న విలపించిన దాఖలాలు చరిత్రలో చాలా ఉన్నాయి. అందులో ఇది కూడా ఒకటి రైతన్న నష్టపోతున్నటువంటి పరిస్థితిలో కూడా మళ్లీ ఇంకోసారి నష్టం పోవేమో ఉద్దేశంతోటి మళ్ళీ వ్యవసాయాన్ని చేయడానికి ముందుకు రావడం జరుగుతుంది. అలాంటి రైతన్నకి అకాల వర్షంతో నేరాలి పోయిన వడ్ల గింజలను వరి పొలాన్ని చూసి గుండె తరుక్కుపోతుంది. రైతన్న కన్నీరు మున్నీరుగా ఏడుస్తున్న పరిస్థితి వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలో అతి భారీగా కుర్నున్న 193 సెంటీమీటర్ల వర్షపాతం 24 గంటల పాటు కురవడంతో నేలరాలిన మొత్తం వరిసెలు,ప్రజా పరిపాలన కాంగ్రెస్ గవర్నమెంట్ లో ప్రతి రైతుకు కూడా నష్టపరిహారం అందే విధంగా రైతు కష్టాన్ని తెలిసిన కాంగ్రెస్ ప్రభుత్వము, రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని రైతన్న విలపిస్తున్నాడు . రైతు మెచ్చిన రైతులకు సంబంధించిన ప్రజా ప్రభుత్వంలో రైతుకు నష్టాన్ని ఎంతో కొంతైనా ఆసరాగా నిలవాలని వరంగల్ జిల్లా నెక్కొండ మండల రైతాంగం కోరుకుంటుంది. వారిలో కొందరు రైతులు గంగపురి చంద్రమౌళి గౌడ్, కొయ్యడ ఐలయ్య గౌడ్ ,కొయ్యడ రాజు గౌడ్, చిరబోయిన ఏకాంబరం, పిట్టల రాజు, తొగరు సంపత్, గ్రామ రైతులు చాలామంది ఉన్నారు.

# నేటి నుండి మండలాలలో అంబులెన్స్ సేవలు


- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- మండలాల బాధ్యులకు అంబులెన్స్‌లను అప్పజెప్పిన ఎమ్మెల్యే



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 31:** షాద్ నగర్ నియోజకవర్గంలోని ఫరూక్ నగర్, కొత్తూరు, కొందుర్గు కేశంపేట నందిగామ ఉమ్మడి మండలాలకు ఒక్కో అంబులెన్స్ చొప్పున లిమ్స్ శంషాబాద్ ఆసుపత్రి వారి సౌజన్యంతో నేటినుండి సేవలు అందుబాటులోకి వచ్చాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయా మండలాల అంబులెన్స్ బాధ్యులకు వాటిని అప్పచెప్పారు. ఇటీవల విజయదశమి పండుగ రోజున అంబులెన్స్‌ను నూతనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్ దానికి సంబంధించిన సిబ్బందిని ఏర్పాటు చేసి వారికి శిక్షణను అందజేసి నేడు పూర్తిస్థాయిలో మండలాలకు సేవల కోసం వారికి స్వాధీన పరిచినట్లు ఎమ్మెల్యే చెప్పారు. శంషాబాద్ లిమ్స్ ఆస్పత్రి యజమాని రామరాజు సహకారంతో ఈ అంబులెన్స్ సేవలను పేద ప్రజలకు ఉచితంగా పెట్టేందుకు ముందుకు రావడం విశేషమని తెలిపారు. తన రాజకీయ అభివృద్ధి తో పాటు అనేక అంశాల్లో సహకరిస్తూ నియోజకవర్గ ప్రజలకు తమ వంతు సహకారం అందించే విధంగా అంబులెన్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతి పేదవాడు ఈ అంబులెన్స్ సేవలను ఉచితంగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఆగిర్యల కృష్ణ రెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చల్ల శ్రీకాంత్ రెడ్డి, జంగ నర్సింహులు, హరినాథ్ రెడ్డి, గూడ విరేష్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి వెంకట్ రాంరెడ్డి, కొత్తూరు కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నేతలు అగ్గనూర్ బస్వం, సురేష్ రెడ్డి, జాకరం చంద్ర శేఖర్, యెన్నం శ్రీధర్ రెడ్డి , గిరి యాదవ్, చంద్ర పాల్ రెడ్డి, కొప్పునూర్ ప్రవీణ్ త్రిప్పిశెట్టి కర్ణకర్, కొమ్ము కృష్ణ, బాధేపల్లి సిద్దార్థ, జాంగారి రవి, హైదర్ ఘోరీ, నెహ్రూ నాయక్, రాజు నాయక్, సుమన్ నాయక్, అన్వర్, అప్పరెడ్డిగూడ మల్లేష్,భాస్కర్ గౌడ్, లింగారెడ్డి గూడ అశోక్, ఖదీర్,సీతారాం, సుఖ్య నాయక్, రాందాస్ నాయక్, బసప్పా, నాగి సాయిలు, కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలకు రక్షణ ఎక్కడ?

- 33 కేవీ లైన్ స్తంభాలకు సీసీలు ఎక్కడ
- కరెంటు అధికారుల దారేటు
- ప్రజల వైపా! కాంట్రాక్టర్ వైపా!









**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 31:** లక్ష్మాపురం నుంచి రామన్నపేట వరకు 32 కెవి లైన్ వేయడం ద్వారా రోడ్డుకు ఒక గజం దూరం కూడా లేకుండా ఉండడం ప్రతి స్తంభానికి సీసీ వేయాలి కానీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన అధికారులు కుమ్మక్కు కావడం వలన ఆయన నచ్చిన స్తంభానికి మాత్రమే సీసీ లో నాణ్యత లేకుండా వేశారు కుమ్మరి కుంట వద్ద స్తంభం నేలమట్టం కావడం జరిగింది ఎవరి పర్మిషన్ లేకుండా చెట్లను విపరీతంగా కొట్టడం ప్రభుత్వం ఆ చెట్ల కోసం విపరీతంగా డబ్బులు ఖర్చు చేయడం కాంట్రాక్టర్ మాత్రం ఎలాంటి పర్మిషన్ లేకుండా అలాంటి చెట్లను కొట్టడం దేనికి సంకేతం ఇస్తుంది రేపు ఈ 33 కెవి లైన్ వలన ప్రజల ప్రాణాలకు నష్టం జరగదని గ్యారెంటీ ఎక్కడపనిచేస్తున్న కార్మికుడికి కనీసం సేఫ్టీ ఇవ్వాలన్న ఆలోచన కాంట్రాక్టర్ కూడా లేదునాకేం పోయింది లే అన్నట్టుగా అధికారులు నిర్లక్ష్యంగా ఉండడం దేనికి సంకేతం ఇస్తుంది ఈ పాపం ఎవరిది



# తెలంగాణ కేబినెట్‌లోకి అజారుద్దీన్

- మైనార్టీ వర్గాల్లో హర్షం
- సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన నేత ఎం.డి. ఇబ్రహీం





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 31:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో మాజీ క్రికెటర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహ్మద్ అజారుద్దీన్‌కు చోటు కల్పించడం పట్ల రాష్ట్రంలోని మైనార్టీ వర్గాలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ కీలక నిర్ణయాన్ని స్వాగతిస్తూ మైనార్టీ నేత ఎం.డి. ఇబ్రహీం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ?అజారుద్దీన్‌కు మంత్రి పదవీ దక్కడం తమకు ఎంతో హర్షనీయమని ఎం.డి. ఇబ్రహీం ఒక ప్రకటనలో మీడియా కు తెలిపారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీ వర్గానికి కేబినెట్‌లో స్థానం కల్పించడం చారిత్రక నిర్ణయమని అన్నారు. గత కొంతకాలంగా తెలంగాణ మంత్రివర్గంలో ముస్లిం మైనార్టీ వర్గానికి ప్రాతినిధ్యం లేకపోవడంపై ప్రతిపక్షాల నుంచి విమర్శలు ఎదురయ్యాయని, నేడు సీఎం నిర్ణయంతో వారి విమర్శలకు చెక్ పెట్టినట్లు అయిందన్నారు. మైనార్టీల ఆకాంక్షలను గుర్తించి, ఈ వర్గానికి మంత్రి పదవి కల్పించడం చాల సంతోషం కలిగించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మైనార్టీల సంక్షేమం మరింత మెరుగుపడుతుందని ఆశిస్తున్నామని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు, కాంగ్రెస్ పార్టీకీ మైనార్టీల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నామని ఇబ్రహీం పేర్కొన్నారు.

# నేడు ఛలో హైదరాబాద్

**సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడికి నిరసనగా**

**నవంబరు 1 ఛలో హైదరాబాద్**

**దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన మహార్యాలీకి పల్లె పల్లెనా కదలిరండి**

**ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 31:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో జస్టిస్ ఫర్ గవాయ్ ఫ్లా కార్డును ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూచీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పైన దాడి ఘటన మీద కేసు ఎందుకు నమోదు చేయడం లేదు?ఎన్నో కేసులను సుమోటో గా స్వీకరిస్తున్న పోలీసు వ్యవస్థకు , న్యాయవ్యవస్థకు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి కనిపించడం లేదా? విశ్వాసాలు, ధర్మాల పేరుతో దాడులు చేస్తే వారికి చట్టాలు వర్తించవా? అని ప్రశ్నించారు.సిజేపై జరిగిన దాడికి నిరసనగా నవంబర్ 1న హైదరాబాద్ లో ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీని నిర్వహిస్తున్నామని ఈ ర్యాలీకి ఆత్మగౌరవంతో జీవించాలని కోరుకునే దళిత ప్రజలు అలాగే న్యాయ వ్యవస్థ మీద గౌరవాన్ని నిలబెట్టడం,రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడడం కోసం కులాలు, మతాలు,పార్టీలతో సంబంధం లేకుండా ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు.దేశ రాజధానిలో, అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరిగితే ఇంకా కేసులు ఎందుకు నమోదు చేయడం లేదు?ఎన్నో కేసులను సుమోటో గా స్వీకరిస్తున్న పోలీసు వ్యవస్థకు,న్యాయవ్యవస్థకు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి కనిపించడం లేదా? అనేక విషయాల మీద స్పందించే మానవ హక్కుల కమిషన్ కు మౌనం ఎందుకు? కోర్టులో దాడి జరిగినా కంటెంట్ ఆఫ్ కోర్టు, కోర్టు ధిక్కరణ కింద శిక్షలు ఎందుకు పడవని అన్నారు.ఈ సమావేశంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ నాయకులు గడ్డం రమేష్ మాదిగ,బాషాబోయిన సత్యనారాయణ యాదవ్,ఉప్పల మత్స్యగిరి మాదిగ,అశోక్ మాదిగ,నరేష్ మాదిగ, ఎల్లయ్య, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న ముప్పారంలో యాదవ్ యంగ్ స్టార్ యూత్ మానవత్వం

**కష్టంలో ఉన్న కుటుంబానికి 'యంగ్ స్టార్' అండ: రూ. 5,000 ఆసరా**

**యువతలో దైవత్వం: అల్వాల పాపయ్య కుటుంబాన్ని ఆదుకున్న సేవా దృక్పథం**

**సంఘీభావం చాటిన యూత్ సభ్యులుబీ హృదయపూర్వక సహాయానికి స్థానికుల నీరాజనం**

**అధ్యక్షులు కట్ల అనిల్ నాయకత్వంలో యువత అడుగు - సేవే లక్ష్యంగా అద్భుత ఘట్టం**

**శ్రీను, రాజు, అశోక్‌ల స్ఫూర్తితో యూత్ మొత్తం కదిలింది: దాతృత్వానికి నిదర్శనం**



**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 31:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని చెట్ల ముప్పరం గ్రామంలో మానవత్వం మరుగవుతున్న ఈ రోజుల్లో, ఇనుగుర్తి మండలంలోని చిన్న ముప్పారం గ్రామానికి చెందిన యాదవ్ యంగ్ స్టార్ యూత్ యువకులు తమ సేవా దృక్పథంతో గ్రామ ప్రజల హృదయాలను గెలుచుకున్నారు. కష్టాల్లో ఉన్న ఓ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవడానికి ఈ యువత చూపిన చొరవ నిజంగా అభినందనీయం.గ్రామానికి చెందిన అల్వాల పాపయ్య కుటుంబం ప్రస్తుతం తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని తెలుసుకున్న యూత్ సభ్యులు చలించిపోయారు. తక్షణమే స్పందించిన ఈ 'యంగ్ స్టార్స్', తమ వంతు సహాయంగా రూ. 5,000 హార్దిక సహాయాన్ని నేరుగా ఆ కుటుంబానికి అందజేశారు.**సంఘీభావం చాటిన యువ బృందం:**యూత్ అధ్యక్షులు కట్ల అనిల్ నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. కష్టాల్లో ఉన్న తమ తోటి గ్రామస్తులకు అండగా నిలవాల్సిన బాధ్యత తమపై ఉందని ఈ సందర్భంగా సభ్యులు తెలిపారు.ఈ అపూర్వ ఘట్టంలో పాల్గొన్న యూత్ సభ్యులు: శ్రీను, రాజు, అశోక్, అయిలు, ఉమేష్, అశోక్, యాకన్న, నరసింహ, అనిల్, యాకాంబరం, మల్లేష్, హరీష్, కృపాకర్ మరియు అయిలు. వీరితో పాటు గ్రామంలోని పెద్దలు మరియు అల్వాల పాపయ్య కుటుంబ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారుకేవలం మాటలకే పరిమితం కాకుండా, తమ చిరు మొత్తాన్ని పోగు చేసి ఒక కుటుంబానికి ఆసరాగా నిలిచిన యాదవ్ యంగ్ స్టార్ యూత్ సభ్యుల దాతృత్వంపై గ్రామ ప్రజలు ప్రశంసల జల్లు కురిపించారు.

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఆత్మకూరు(ఎం)మండల**

# కాంగ్రెసు నాయకుల ప్రచారం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 31:** ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు శుక్రవారం రోజున జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా రహమ్మత్ నగర్ డివిజన్ 165,166 బూత్లో విస్తృతంగా పర్యటించి ప్రతి యొక్క ఇంటికి తిరిగి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను వివరించి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ చెయ్యి గుర్తుపై ఓటు వెయ్యాలని ఓటర్లను అభ్యర్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,బీసి సెల్ అధ్యక్షుడు కట్టేకోల హనుమంత్ గౌడ్,ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్య, మండలనాయకులు దొంతరబోయిన భాస్కర్ పాల్గొన్నారు.

# ధర్మ ధీక్షలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 31:** హైదరాబాద్ లోని ఉస్మానియా క్యాంపస్లో ఓయు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ కులాలకు చట్టసభల్లో రిజర్వేషన్ల సాధనకై ధర్మ దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకాటి శ్రీహరి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఓయూ జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతానికీ గురై ఎండీ కరీం మృతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 31:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం నాంచారిపేట గ్రామానికీ చెందిన ఎండీ కరీం (50) అనే వ్యక్తి శుక్రవారం సాయంత్రం విద్యుత్ ఘాతానికీ గురై మృతిచెందారు. మృతుడు ట్రైలర్ గా పని చేస్తున్నాడు.మృతుడికి ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారు. బీద కుటుంబం అని మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.


# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు రిటైర్డ్ ఏఈ చల్లా రగోత్తం రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ అక్టోబర్ 31:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంనికి చెందిన బండా రంజన్ రెడ్డి వారి ప్రథమ కుమారుడు బండ అఖిల్ రెడ్డి –సాహితి రెడ్డి ల వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, రిటైర్డ్ ఏఈ చల్లా రగోతంరెడ్డి, కర్కాల రవీందర్ రెడ్డి, గట్ల వరుణ్, రాపాక సుధాకర్,తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# సారాజుపేటలో పౌర హక్కుల దినోత్సవం

**- కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ ఆంజనేయులు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 31:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సారాజుపేట గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం ఎస్సీ కాలనీ యందు శుక్రవారం రోజున నిర్వహించేర్చబడింది.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపైన ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు,భద్రయ్య,ఎస్సీ హాస్టల్ వార్డెన్ ఆనంద్,గ్రామ పెద్దలు కిష్టయ్య,తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్



**తొలిఅక్షరం/నెక్కొండ అక్టోబర్ 31:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నారాయణ గిరి సంతోష్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొమ్మరబోయిన రమేష్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బూరుగు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువరైతు అంబటి నాగరాజుకు సన్మానం

**- సన్మానించిన క్రిస్టల్ కంపెనీ వారు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 31:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం ధర్మాపురం గ్రామంలో అంబటి నాగరాజు అనే యువరైతు మోత్కూరు పట్టణంలోని ఫ్యూచర్ క్రాఫ్ కేర్ సెంటర్ ఫర్టిలైజర్ షాప్ లో క్రిస్టల్ కంపెనీ వారి 846 అనే హైబ్రిడ్ వరి విత్తనాలు కొనుగోలు చేయడం జరిగింది. ఈ వానకాలం పంటలో 1 ఎకరం 10 గుంటలు (1.10) సాగు చెయ్యగా అతనికి 51 క్వింటలు దిగుబడి రావడం జరిగింది.క్రిస్టల్ కంపెనీ వారు వచ్చి ఆ యువరైతుని సన్మానించడం జరిగింది.

## హజ్రత్ సయ్యద్ కాజా నసీర్ రొద్దీన్ బాబా గార్మ్ల గంధం మహొత్సవం

**- ఘనంగా నాలుగో వార్షికోత్సవం**



**తొలి అక్షరం/మాడుగులపల్లి/అక్టోబర్ 31:** మాడుగుల పల్లి మండలం కుక్కడం గ్రామం లో ఉన్నటువంటి పవిత్రమైన దర్గా హజ్రత్ సయ్యద్ కాజా నసీర్ రోదిన్ బాబా వద్ద గార్మి గంధం మహొత్సవం ఘనంగా నిర్వహించారు.మొదట దర్గా దగ్గర ప్రార్థన నిర్వహించి జెండా ఆవిష్కరణ చేశారు. దర్గా నిర్వాహకులు షబ్బీర్ బాబా వచ్చిన భక్తులకు భోజనం ఏర్పాటు చేశారు. తదనంతరం ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి గంధం మహొత్సవం డీజే పాటలతో ఘనంగా ఊరేగింపు కార్యక్రమం చేయడం జరిగింది. మత పెద్దలు , హిందువులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సలాం జెమీమా..



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 31:** క్రికెట్ క్రీడలోదశాబ్దాల వివక్షనుబద్దలు కొట్టిదేశంలోని మహిళలందరికిపట్టం కట్టినని అసమాన పోరాటంచరిత్రలో నిలుస్తుంది..మహిళల క్రికెట్టాఅని ఎగతాళి చేసినపురుషాధిక్యత మెదళ్ళనుషేక్ చేసిననీ అసమాన పోరాటంచరిత్రలో నిలుస్తుంది..సలాం జెమీమా..గుట్టంత లక్ష్యాన్నిదూది పింజను చేసిననీ ఆటచరిత్రలో నిలుస్తుంది.. మహిళల క్రికెట్ అంటేబోరుగా ఫీలయ్యే జనాలనుజిమిని వేళ్ళ మీదనిలబెట్టినజినీ ఆటచరిత్రలో నిలుస్తుంది.సలాం జెమీమా..ఓ మిథాలిరాజ్ఓ హర్మన్ ప్రీత్ఓ స్మృతీమందానసరసనజిమరో తారగ నిలిచిననీ పోరాటంరేపటి తరానికి ఆదర్శం..సెంచరీ చేసాక కూడాఎమోషన్స్ చూపించని నీ మెచ్యూరిటీచరిత్రలో నిలుస్తుంది..సలాం జెమీమా..ఆచరించే ధర్మం ఏదైనాఆట మనుష్యులనుజికలుపుతుందనిరుజువు చేసిననీ అసమాన పోరాటం చరిత్రలో నిలిచిపోతుంది..ఆట ముగిసాకనువ్వు కార్చినకన్నీళ్ళుజికోట్ల హృదయాలను కదిలించిన సన్నివేశం చరిత్రలో నిలిచిపోతుంది

**- డాక్టర్ ఫిరోజ్ కాకతీయ యూనివర్సిటీ**

# పోలీస్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి

**టూ కే రన్ సుమారు రెండు కిలోమీటర్లు .. టోల్ ప్లాజా వద్ద వరకు**

**ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేటి యువతకు ఆదర్శం**

**560 ముక్కలైన దేశాన్ని.. ఒక్కటి చేసిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్.**







**తొలి అక్షరం/మాడుగులపల్లి/అక్టోబర్ 31:** ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా మాడుగుల పల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో . రన్ ఫర్ యూనిటీ - 2కే రన్ ను మాడుగులపల్లి ఎస్ఐ ఎస్ కృష్ణయ్య జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పోలీస్ స్టేషన్ నుండి టోల్ ప్లాజా వరకు 'రన్ ఫర్ యూనిటీ" 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎస్ కృష్ణయ్య మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31ని రాష్ట్రీయ ఏక్తా దివస్ గా పిలుస్తాం అన్నారు.వల్లభాయ్ పటేల్ గారి పోరాట పటిమ ద్వారా, భారత దేశ చరిత్రలోనే ప్రఖ్యాత వ్యక్తిగా గుర్తింపు పొందారని వల్లభాయ్ పటేల్ రాష్ట్ర ఐక్యతకు చేసిన కృషి నాయకత్వ లక్షణాలను మెచ్చి, మహాత్మా గాంధీ ఆయనకు "సర్దార్" బిరుదును ఇచ్చారని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ తో మన తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక అనుబంధం వుందని, 1947 ఆగస్టు 15న మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది, కానీ తెలంగాణ రాష్ట్రం నిజాం నిరంకుశ పాలనలో ఉండేదని, సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి పోరాట పటిమతో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ సంస్థానం భారత దేశంలో విలీనం కావడం జరిగింది అన్నారు. వందలాది సంస్థానాలను ఒక్కటి చేసిన మహనీయుడికి ఘననివాళులు అర్పిస్తూ.., జాతీసమైక్యతకు పునరంకితమై మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు.దేశ సమగ్రతను కాపాడేందుకు అవిశ్రాంత కృషి చేసి ఉక్కు మనిషిగా పేరుగాంచిన, దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని దేశ సమగ్రతను కాపాడుతూ, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలవాలని పిలుపునిచ్చారు. దేశ సార్వభౌమత్వాన్ని, ఐక్యతను కాపాడేందుకు రన్ ఫర్ యూనిటీ దోహదపడుతుందన్నారు. మన దేశంలో భిన్న మతాలు, జాతులు, వివిధ భాషలు మాట్లాడే ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు పలు రకాలుగా ఉన్నప్పటికీ వారి ఆచార, వ్యవహారాలను ప్రతి ఒక్కరూ గౌరవిస్తూనే అన్ని వర్గాల ప్రజలు ఐక్యమత్యంగా జీవిస్తున్నామన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య సమరయోధులు, వివిధ సంస్థానాలుగా ఉన్న భారత దేశాన్ని ఒక్కతాటిపై తీసుకువచ్చి రాష్ట్ర ఐక్యతకు పాటుపడిన గొప్ప నాయకుడనీ, ఉక్కు మనిషిగా పిలవబడే సర్దార్ వల్లభాయ్ పటేల్ జ్ఞాపకార్థం గుజరాత్ లోని నర్మదా నదిపై ప్రపంచంలోనే అత్యంత ఎతైన 182 మీటర్ల విగ్రహాన్ని నిర్మించడం జరిగిందన్నారు.మన దేశానికి స్వాతంత్రం వచ్చిన సందర్భంలో దేశవ్యాప్తంగా ఉన్న సంస్థానాలు భారత యూనియన్ లో కలిసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారన్నారు. ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగాలతో పోరాడి సాధించుకున్న ప్రజాస్వామ్య భారతదేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. విద్యార్థులు మన దేశ గొప్పతనాన్ని తెలుసుకొని తమ భావి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకొని, దేశ సమగ్రతను కాపాడేందుకు సామాజిక స్పృహను అలవర్చుకోవాలన్నారు. ఆ మహనీయుని కృషి ఫలితంగానే నేడు మన దేశాన్ని ఒకే చిత్రపటంలో చూస్తున్నామని తెలిపారు.జాతీయ ఐక్యత దినోత్సవ స్ఫూర్తితో ప్రతి విద్యార్థి దేశ ప్రగతికి కృషి చేయాలని సూచించారు. ఈ ( టు .కె . రన్ )లో ప వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు, పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ రన్ ను విజయవంతం చేయడం జరిగింది.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**• నష్టపరిహారం తక్షణమే చెల్లించాలి**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 31:** పంట నష్టపోయిన రైతులను ఆదుకొని, ప్రభుత్వం నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని భారత కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ కోరారు. గత రెండు రోజుల నుండి రాష్ట్ర వ్యాపితంగా కురిసిన మొంథా తుపాను కారణంగా మహబూబాబాద్ లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురవడంతో పాకాల చెరువు, పూసపల్లి చెరువు, జనాల చెరువు, మున్నేరు వాగు, రాళ్ల వాగు భారీ వరదలతో ఉప్పొంగి సమీపన ఉన్న రైతుల పంటలు సుమారుగా వందలది ఎకరాల పంట నీట మునిగి కొట్టుకుపోయాయి. శుక్రవారం సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ ఆధ్వర్యంలో రైతులు శాసన సభ్యులు డాక్టర్ మురళి నాయక్ ను మున్నేరు వాగు సమీపంలో కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మొంథా తుపాను కారణంగా భారీ వరదలతో చేతికొచ్చిన వందలది ఎకరాల వరి పంటలు భారీగా నీళ్లలో మునిగి కొట్టుకోపోయాయని అన్నారు. చేతికొచ్చిన పంటలు నీళ్లపాలు కావడంతో రైతులు గుండెలు బాదుకుంటు శోక సముద్రంలో మునిగిపోయారని ఆవేదన వ్యక్తం చేసారు. అప్పులు చేసి పంటలు వేస్తే నీళ్ల పాలు అయ్యాయని అన్నారు. నష్టపోయిన రైతులకు వెంటన్నే నష్టపరిహారం అందించేల ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను అదేసించాలని శాసనసభ్యులు మురళి నాయక్ ను కోరారు.అలాగే 15..16 వార్డులకు ప్రజలకు స్మశాన వాటిక లేక చనిపోయిన శవాలను మున్నేరు వాగు పక్కనే దహనాలు చేస్తున్నారు. దంతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. మున్నేరు వాగు సమీపంలో ఆ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూమి సేకరించి స్మశాన వాటికకు కేటాయించాలని, నిధులు కూడా కేటాయించాలని కోరారు.భారీ వర్షాలకు మున్నేరు వాగు వరద పోటేత్తదంతో మున్నేరు వాగు పక్కనే ఉన్న కల్వర్టు లో నీళ్లు వరద ఉధృత్తి బాగా పెరిగి పొలాలమీదుగా నేసనల్ హైవే మెయిన్ రోడ్డు పైకి వస్తున్నది దంతో వాహన దారులకు తీవ్ర అంతరాయం కలుగుతుంది రాకపోకలు బందు ఔతుంది దంతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని భవిష్యత్ లో నీళ్లు ఆగకుండా పోవాలంటే ఆ ప్రాంతంలో కొత్తగా 24పిట్ల చొప్పున నాలుగు చెక్ డ్యాంలునిర్మించాలని దంతో మెయిన్ రోడ్డు మీదికి నీళ్లు రాకుండా సఫిగా బైటికి వెళ్ళిపోతుందని రోడ్డుకు అంతరాయం ఉన్నాడని అన్నారు.ఇట్టి సమస్యలపై శాసనసభ్యులు మురళి నాయక్ మాట్లాడుతూ రైతులకు పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక ప్రభుత్వనికి నష్టపోయిన ప్రతి రైతులకు నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మెయిన్ రోడ్డు మీద కొత్త చెక్ డ్యామ్ నిర్మాణానికి ఎస్టిమేషన్ సిద్ధం చేయాలనీ చెక్ డ్యామ్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు.ఆ ప్రాంత ప్రజల అవసరాలకు స్మశాన వాటికకు కోసం మున్నేరు సమీపంలో ప్రభుత్వ భూమిని సేకరించి నివేదిక సిద్ధం చెయ్యాలని సంబంధించిన ఆ ఆ శాఖ అధికారులను కోరారు. స్మశాన వాటిక నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.పై ప్రజల అవసరాల కోసం కోరిన అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖ అధికారి తిరు పతి రెడ్డి మహబూబాబాద్ తహసీల్దార్, నేసనల్ హైవే రోడ్డు DE సంబందిన శాఖల అధికారులు రైతులు ప్రజలు పాల్గున్నారు.

# కార్మికులకు అండ ఏఐటీయూసీ జెండా



**• కార్పొరేట్ లకు కొమ్ముకాస్తున్న మోడీ.**




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 31:** కార్మికులకు అండ ఏఐటీయూసీ జెండా అని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి అన్నారు. ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి భారీ ర్యాలీ నిర్వహించిన శ్రేణులు ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం జిల్లా కేంద్రంలోని సిటీ లారీ ట్రాన్స్పోర్ట్ హమాలీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఏఐటీయూసీ జెండా ఎగురవేసిన జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి ఈ సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది . కార్మికులను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి అజయ్ సారధి రెడ్డి, రేషపల్లి నవీన్ లు మాట్లాడుతూ ఈ దేశంలో స్వాతంత్రానికి పూర్వం ఆవిర్భవించి నాటి నుండి నేటి వరకు కార్మికుల పక్షాన పోరాటం చేసిన ఏకైక సంఘం దేశంలో అన్నారు ఈ దేశంలో కార్మికులకు ఉద్యోగ భద్రత అసంఘటిత కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం కావాలని పోరాటం చేసింది ఏఐటీయూసీ అన్నారు దేశంలో ఒకవైపు మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్ లుగా చేస్తే దేశవ్యాప్తంగా అనేక సమ్మెలు నిర్వహించి దేశ కార్మికులను ఏకం చేసిన సంఘం ఏఐటీయూసీ అన్నారు ఒకవైపు మోడీ ఆదాని అంబానీ లకే ప్రభుత్వ రంగ సంస్థలు అప్పజెప్పడాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామన్నారు ఎల్ఐసి ని ఇటీవల ఆదాని కోసం వేల కోట్ల రూపాయలు అప్పజెప్పడాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమం ఉప్పొంగుతుందని రానున్న కాలంలో కార్మికుల చేతుల్లో మోడీ పతనం తప్పదన్నారు మానుకోట జిల్లా కేంద్రంలో కార్మికుల కండగా అనేక పోరాటాలు చేశామన్నారు అంగన్వాడీలు ఆశా వర్కర్లు సెకండ్ ఏఎన్ఎంలు వీధి వ్యాపారస్తులు భవన నిర్మాణ కార్మికులు రిక్షా కార్మికులు సిటీ ట్రాన్స్పోర్ట్ హమాలీ కార్మికులు కార్మికుల కోసం యాజమాన్యాలతో మాట్లాడి రేట్లు పెంచి కార్మికుల పక్షాన నిలబడ్డామన్నారు ఏఐటిసి ఉద్యమాలకు ఆకర్షితులై అనేక సంఘాలు ఏఐటీయూసీ లో చేరుతున్నారన్నారు మానుకోట ప్రాంతంలో వీధి వ్యాపారుల కోసం అడ్డాలు కాపాడడం కోసం అనేక ఉద్యమాలు చేశామన్నారు పండ్ల వ్యాపారులు గుంచి వ్యాపారుల కోసం నిరంతర పోరాటాలు చేస్తున్నామన్నారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ రానున్న కాలంలో కార్మికుల పక్షాన పోరాటం చేస్తామని కార్పొరేటీకరణ చేస్తున్న మోడీ పతనం 2029 ఎన్నికల్లో తప్పదని జోషియం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్ ఏఐటిసి నేతలు మంద శంకర్ వీరవెల్లి రవి వెలుగు శ్రావణ్ వంకాయలపాటి జక్క రయ్య పెరుగు కుమార్ బానోతు లింగ్యానాయక్ జలగం ప్రవీణ్ ఆబోతు అశోక్ వంకాయలపాటి చిరంజీవి రాము సోమయ్య ముత్యాలు రాములు కిషన్ నారాయణ రమణ మధు విజయ్ నాగేశ్వరరావు పాషా యూసుఫ్ వీరన్న శేఖర్ కార్మికులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన స్ఫూర్తి యువతకు ఆదర్శంగా తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడు, ఐక్యమత్యంతో ఏదైనా సాధ్యం అవుతుంది**

**జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, రన్ ఫర్ యూనిటీ 2కె,25, కార్యక్రమంలో యువతీ, యువకులతో ఉత్సాహంగా పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ**






**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 31:** సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన స్ఫూర్తి యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150,వ జయంతి పురస్కరించుకుని మహబూబాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ, 2కె రన్ ను "జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో,"లి లు జెండా ఊపి రన్ ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్, జనరల్ హాస్పిటల్, ఎన్టీఆర్ స్టేడియం వరకు కొనసాగిన ఈ రన్ లో జిల్లా కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్, డీఎస్పీలు, పోలీస్ యంత్రాంగం, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, స్థానిక యువతీ, యువకులు, వాకర్స్, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ స్టేడియం వరకు కొనసాగి ర్యాలీలో పాల్గొన్న వారితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన మార్గంలో యువతి, యువకులు, ప్రతి ఒక్కరూ ఐక్యతగా ఉండి ప్రయాణిస్తే మెరుగైన సమాజం నిర్మాణం కోసం మరింత కృషి చేసినట్లు అవుతుందని ఆయన ఐడియాలజీ, యూనిటీని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ముందుకు సాగాలని సూచించారు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మాట్లాడుతూ ఉక్కుమనిషి శ్రీ సర్దార్ వల్లభాయి పటేల్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం అని మెరుగైన సమాజం కోసం ఆయన చూపిన మార్గాన్ని ఐకమత్యంతో అనుసరించాలని సూచించారు, జిల్లావ్యాప్తంగా అమరవీరుల సంస్కరణ వారోత్సవాలు వివిధ కార్యక్రమాల ద్వారా జరుపుకొని వారి యొక్క త్యాగాలను గుర్తుకు చేసుకున్నామని, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐడియాలజీ ప్రకారం జిల్లాలో ఎలాంటి విపత్కర పరిస్థితిలోనైనా ధైర్యంగా జిల్లా కలెక్టర్ యంత్రాంగం ఎదుర్కొని సమస్యలను అధిగమించి ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని, అందులో భాగంగానే గతంలో వరదలు వచ్చిన సమయంలో యూరియా పంపిణీలో చేసిన కృషి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో పోలీసు యంత్రాంగం జిల్లా యంత్రాంగం పకడ్బందీ ప్రణాళికతో రైతులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని భవిష్యత్తులో కూడా ఇలా ముందుకు వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు తిరుపతిరావు, శ్రీనివాసరావు, విజయ ప్రతాప్, మోహన్, సిఐలు మహేందర్ రెడ్డి, సర్వయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో జాతీయ ఐక్యత దినోత్సవం



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 31:** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రామన్నపేట పోలీస్ వారి ఆధ్వర్యంలో"రన్ ఫర్ యూనిటీ" ని సుబాష్ బొమ్మ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు 2కె రన్ ను ఎమ్మార్వో ఎంపీడీవో ఎస్సై రామన్నపేట ప్రారంబించడం జరిగినది. వారు ప్రజలకు స్వాతంత్ర సమరయోధులు సేవల గురించి, వారు చేసిన త్యాగము గురించి ప్రజలకు పోలీసు వారికీ ఉన్న సంబంధాల గురించి ప్రజలకు అవగాహనా కలిగించడం జరిగింది. ఎమ్మార్వో లాల్ బహదూర్ ఎంపీడీవో రాములు పోలీస్ సిబ్బంది కె.రాంబాబు, సిహెచ్.సత్యనరా యణ, డి.స్వామి, టి.ప్రవీణ్ కుమార్, సైదులు,కృష్ణమూర్తి,రవి, జూనియర్ కాలేజి విద్యార్థిని విద్యార్థులు (150 మెంబర్స్), కాలేజి సిబ్బంది (10 మెంబర్స్ ), మండల ప్రజలు పెంటయ్య, సల్వేరు అశోక్, వెంకటేష్, బల్గురి అంజయ్య, సోమయ్య, నాగేష్, ఉదయ్ ఇతర అధికారులు ప్రజలు 50 మంది పాల్గొన్నారు.

## అంబా భవాని మాతకు ప్రత్యేక పూజలు



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 31:** షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ఎలికట్ట గ్రామంలోని ప్రసిద్ధ అంబా భవాని మాత దేవాలయంలో ప్రతి శుక్రవారం జరిగే ప్రత్యేక అభిషేక కార్యక్రమం భక్తులకు అమృత స్వరూపంగా మారింది. ఈ ఆనవాళ్లలో భాగంగా, దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముత్యాలరాజు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు అమ్మవారికి పంచామృతాలు, గంగాజలం, కొబ్బరి నీరు, పాలు, తేనెతో అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అభిషేకం సమయంలో దేవాలయం అమ్మవారి నినాదాలతో ఆ ప్రాంతం భక్తి వాతావరణంతో నిండిపోయింది. కమిటీ సభ్యులు బోయినపల్లి ఆంజనేయులు గౌడ్, అమృత సతయ్య తదితరులు ముందువరుసలో నిలబడి, అమ్మవారి కోసం రుద్రాభిషేక మంత్రాలు జపిస్తూ పూజలకు అందరూ సహకరించారు. గ్రామాంచలంలోని భక్తులు అధిక సంఖ్యలో హాజరై, అమ్మవారి దర్శనం చేసుకుని, మనసులో ఆకాంక్షలు చెప్పుకున్నారు. ముత్యాలరాజు మాట్లాడుతూ...ప్రతి శుక్రవారం ఈ అభిషేకం గ్రామస్థులకు మానసిక శాంతి, శారీరక ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది. దేవాలయ అభివృద్ధికి కమిటీ ప్రతి కార్యక్రమానికి స్పందిస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థులు అమ్మవారి పాదాలకు తమ భక్తిని అర్పించుకుని, దేవాలయ చుట్టూ ఐక్యతా వాతావరణం ఏర్పడింది. రాబోయే శుక్రవారాల్లో కూడా ఇలాంటి పూజలు జరగనున్నట్లు కమిటీ తెలిపింది. ఈ అవకాశాన్ని పొందిన భక్తులు దేవాలయానికి వెళ్లి, శాంతిని పొందాలని కమిటీ పిలుపునిచ్చింది.

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ప్రధానోపాధ్యాయుని పదవి విరమణ వేడుకలు

**ఏడు సంవత్సరాలు పైగా విద్యను బోధించిన శ్రీ నన్నూరు వెంకట్ రెడ్డి.. తీర్చిదిద్దిన ప్రభుత్వ పాఠశాలని ..**

**మీరు మా బడిని వీడి "వెళ్లొద్దు సార్ .. వెళ్లొద్దు సార్" దుఃఖంతో బోరుణ విలపించిన విద్యార్థిని విద్యార్థులు..**






**తొలి అక్షరం/మాడుగులపల్లి/అక్టోబర్ 31:** నల్గొండ జిల్లా మాడులపల్లి మండలం కుక్కడం గ్రామం (ఎంపీ. యుపి.ఎస్) ప్రభుత్వ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు శ్రీ నన్నూరు వెంకట్ రెడ్డి పదవి విరమణ వేడుకలు ఘనంగా జరిగాయి. కుక్కడం ప్రభుత్వ పాఠశాలలో ఏడు సంవత్సరాలు పైగా ఉపాధ్యాయునిగా మరికొంత కాలం తన ప్రధానోపాధ్యాయులుగా తన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వర్తించారు. సభ అధ్యక్షతన ఉపాధ్యాయిని మాట్లాడుతూ తన 35 సంవత్సరాల సుదీర్ఘ సర్వీసులు అందించన వేలాదిమంది విద్యార్థిని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయులు శ్రీ నన్నూరు వెంకట్ రెడ్డి కి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియపరిచారు. అదేవిధంగా తన సొంత నిధులతో బడి అభివృద్ధి కోసం ఎన్నో ఉత్తమమైన పనులు మరియు పాఠశాల నందు ఒక తరగతి గదిని నిర్మించారు, నిజంగా వారికి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ తన జీవనం ప్రస్తావం ప్రసంగించారు. అక్టోబర్ 6 వతేది 1964 సం 11 త మునుగోడు మండలం గూడాపూర్ అనే గ్రామంలో అనసూరమ్మ, బొజ్జిరెడ్డి దంపతులకు మూడవ ముద్దు బిడ్డగా జన్మదిన జరిగింది. తన ప్రాథమిక విద్యాభ్యాసం అంతా తన స్వగ్రామంలోనే కొనసాగింది. విద్యాభ్యాసం జడ్పీహెచ్ఎస్ , ఇంటర్మీడియట్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నల్గొండ , డిగ్రీ నాగార్జున కాలేజ్ , ఆర్ట్స్ కాలేజీ నందు ఎంఏ పూర్తి చేసి పట్ట పొందాను .ఆ తర్వాత విద్య బోధనపై ఉన్న మక్కువతో ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకొని నవోదయ పాఠశాల నలగొండ నందు 1990లో ఉపాధ్యాయుడిగా చేరడం జరిగింది .ఆ తర్వాత నల్గొండకు చెందిన శోభారాణిని జీవిత భాగస్వామి చేసుకున్నారు. వారికి స్నేహ అనే ముద్దుల కూతురు జన్మించడం జరిగింది. ఆ తర్వాత 2000 సంవత్సరం వరకు నవోదయ పాఠశాలలోనే ఐడెడ్ ఉపాధ్యాయులుగా కొనసాగి ఒక సంవత్సరం తర్వాత యుపిఎస్ కేశరాజు పల్లి గ్రామంలో టీచరుగా లో నియామకం అయ్యారు. ఆ తర్వాత తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం, అల్లిగూడెం పాఠశాలలో ఉపాధ్యాయులుగా కొనసాగారు. ఈ నేపథ్యంలో మండలస్థాయిలో, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను పొందటం' జరిగింది. ఆతర్వాత " 2013 లో నుండి సాంఘీకశాస్త్రం ఉపాధ్యాయులుగా పదోన్నతిని పొంది మండలం. భీమనపల్లెలో వారి సేవలనందించటం జరిగింది ౖ స్నేహ ఉన్నత విద్యాభాగం తర్వాత స్నేహకు సంతోష్ తో వివాహం , సంతోష్ ను వారి ముద్దుల అల్లుడిగా స్వీకరించటం జరిగింది . వారి సర్వీస్ లో చివరి పాఠశాలగా 9.7.2018న కుక్కడం పాఠశాలకు సాంఘిక శీఘ్రు ఉపాధ్యాయుగా బరిలీపై వచ్చి ఇక్కడ ప్రధానోపాధ్యాయ -లుగా కొనసాగటం జరిగింది. ఇక్కడ ప్రధానోపాధ్యాయులుగా వారిసేవలు -మరువలేనివి. పాఠశాల అభివృద్ధికి వారి కృషి అభినందనీయం. వారి యొక్క సమయపాలన, క్రమశిక్షణ, సహనం. స్నేహభావం విద్యార్థుల్లో ఉపాధ్యాయుల్లో, గ్రామస్థులలో వారిపైన అభిమానాన్ని పెంచుకొనేలా చేసింది., శరి విధంగా వీరు ఎందక విద్యార్థులకు ఉన్నతులుగా తీర్చిదిద్దటం జరిగింది. ఈ పాఠశాలకు వచ్చిన తర్వాత వీరికి సమైరా. అభ్రయాం అనే ఇద్దరు ముద్దుల grand children వారి జీవితంలోకి రావటం జరిగింది. ఇలా వృత్తి జీతంలో 35 సం? రాల 6 నెలల సర్వీస్ను పూర్తి చేసుకుని నేడు ఉద్యోగ విరమణ చేసుకోవడం అభినందనీయం. మరోవైపు బడిని వీడిపోతున్నందుకు చాలా బాధ రకంగా ఉందని తెలిపారు. అదేవిధంగా పాఠశాల నందు విద్యార్థి విద్యార్థులు సార్ మీరు వెళ్లొద్దు వెళ్ళొద్దు అంటూ దుఃఖంతో బోరుణ విలపించారు. ఈ కార్యక్రమంలో మాజీ తాజా ఎంపీటీసీ బట్టు రాధ మాధవరెడ్డి, మాడుగులపల్లి, వేములపల్లి సంబంధించిన ఎంఈవోలు, పలు గ్రామాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, మరియు పూర్వ విద్యార్థులు , విద్యార్థినీ విద్యార్థులు, మాజీ స్కూల్ చైర్మన్ బొంగర్ల సుమలత నరేష్, కళాబృందం పందిరి సత్యం, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవాల స్ఫూర్తితోని, కార్మిక చట్టాలను రక్షించుకోవడం కోసం, సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి: ఏఐటీయూసీ

**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 31 :** ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా వ్యాప్తంగా,, ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించి న ఏఐటీయూసీ నాయకత్వం,, జిల్లా కేంద్రంలో జిల్లా వైద్యశాలలో ఘనంగా ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించి ప్రసంగిస్తున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ 1920 అక్టోబర్ 31వ తేదీన, బొంబాయి నగరంలో ఏర్పడిన ఏఐటీయూసీ, ఆనాడు యూనియన్లు పెట్టుకునే హక్కు సాధించుకోవడం జరిగినది, ప్రమాద నష్టపరిహార చట్టం సాధించుకోవడం జరిగింది, వేతనాలు చెల్లింపు చట్టం, పారిశ్రామిక వివాదాల చట్టం, కనీస వేతనాలు చట్టం, ఫ్యాక్టరీల చట్టం,ఈఎస్ఐ చట్టం,ప్రావిడెంట్ ఫండ్ చట్టం,ప్రసూతి ప్రయోజనాల చట్టం, బోనస్ చెల్లింపు చట్టం,కాంట్రాక్ట్ కార్మికుల పర్మినెంట్ చేయాలన్న చట్టం, బాల కార్మిక నిషేధ చట్టం,ఉద్యోగ పదవీ విరమణ పెన్షన్ పథకం,భవన నిర్మాణ మరియు ఇతర కార్మికుల సంక్షేమ చట్టం, ఉపాధి హామీ చట్టం,వీటితోపాటు 44 కార్మిక చట్టాలను ఏఐటియుసి అగ్రభాగాన నిలబడి,, పోరాటాలు, ఉద్యమాలు చేయడం ద్వారా సాధించుకోగలిగామని చెప్పటానికి ఏమాత్రం సంకోసించడం లేదు, పై చట్టాలన్నీ నేటికీ అమలు అవుతున్నాయి,, ఈ సందర్భంలో నూట ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని, 106వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంలో,కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న కార్మికుల వ్యతిరేక, ప్రమాదకర విధానాలను ఎదురుకోవడం, అత్యంత ప్రాధాన్యత అంశం,సబ్బండ కార్మిక వర్గాలు,సాధించుకున్న చట్టాలను రక్షించుకోవడం కోసం, సమరశీల పోరాటాలు నిర్వహించి, 44 కార్మిక చట్టాలను యధా విధంగా కాపాడుకోవాలని, లాభాలలో నడుస్తున్న అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తున్న అన్నిటిని, మళ్లీ ప్రభుత్వ రంగంలోకి తీసుకువచ్చే వరకు,నాటి పోరాటస్ఫూర్తితోని ఉద్యోగ,, కార్మిక, కాంట్రాక్ట్,థర్డ్ పార్టీ,స్కీం వర్కర్స్, కర్షకులు,, కార్మిక వర్గం,క్రియాశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, ముత్యాల రాజు, ఇంజం కొమురయ్య,ఏఐటీయూసీ మండల అధ్యక్షులు పెద్దకాసు వినోద్, కొత్తూరు శ్రీనివాస్,, సమత, బోడ రమేష్, కళావతి, రాజయ్య, భాలు, బభాల్ సింగ్, లక్ష్మణ్, సంధ్య, సువర్ణ, అంజలి,, సామల రమ, లావుద్య రాములు, మొలుగూరి రాంబాబు, నరేష్, సమ్మక్క సుజాత, స్వరూ, కుమార్, మాతంగి శ్యామసుందర్, పాల్గొన్నారు



# ప్రభుత్వ సాయం నిరంతర ప్రక్రియ: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**● కేశంపేట నందిగామ కొత్తూరు మండలాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ● లబ్ధిదారులకు రూ. 23లక్షల 24వేల చెక్కులు అందజేత**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 31:** అనేక ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్న పేద ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం నిరంతరం ప్రభుత్వ సాయం అందజేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షాన నిలబడుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ పట్టణ ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గంలోని కొత్తూరు నందిగామ కేశంపేట మండలాలకు సంబంధించి 23 లక్షల 24 వేల రూపాయల చెక్కులను 65 మంది బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. అనేక విపత్కర పరిస్థితులలో ఆరోగ్యం కోసం ఎంతో ఖర్చుపెట్టి అప్పుల పాలెం ఇబ్బందులు పడుతున్న ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిరంతరంగా వారికి సాయం అందజేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. పేద ప్రజలు తమ ప్రాణాలను కాపాడుకునేందుకు లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకొని వైద్యం పొందుతున్నారని ఓవైపు ఆరోగ్య శ్రీ మరోవైపు సీఎం రిలీఫ్ ఫండ్ లాంటి బృహత్తర కార్యక్రమాలతో వారికి స్వాంతన చేకూరుతుందని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ పేద ప్రజలకు సాయం చేసేందుకు ఎక్కడ వెనుకడుగు వేయడం లేదని ఎమ్మెల్యే శంకర్ వివరించారు. పేద ప్రజలకు నిరంతరం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అదేవిధంగా ఆరోగ్యశ్రీల ద్వారా ఎంతో ఆర్థికంగా అండగా నిలబడుతుందని పేద ప్రజలను తమ సొంత కన్న బిడ్డల ప్రభుత్వం చూసుకుంటుందని అన్నారు. అతి త్వరలో ఫరూక్ నగర్, కొందుర్గు, కేశంపేట మండలాలకు కూడా పెద్ద ఎత్తున లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయలు ఉన్నట్లు శంకర్ తెలిపారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఆగిర్యల కృష్ణ రెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చల్ల శ్రీకాంత్ రెడ్డి,జంగ నర్సింహులు, హరినాథ్ రెడ్డి,గూడ విరెష్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి వెంకట్ రాంరెడ్డి ,కొత్తూరు కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నేతలు అగ్గనూర్ బస్వం, సురేష్ రెడ్డి,జాకరం చంద్ర శేఖర్ ,యెన్నం శ్రీధర్ రెడ్డి , గిరి యాదవ్,చంద్ర పాల్ రెడ్డి, కొప్పునూర్ ప్రవీణ్ త్రిప్పిశెట్టి కర్ణకర్,కొమ్ము కృష్ణ, బాధేపల్లి సిద్దార్థ, జాంగారి రవి, హైదర్ ఘోరీ, నెహ్రూ నాయక్, రాజు నాయక్, సుమన్ నాయక్, అన్వర్, అప్పరెడ్డిగూడ మల్లేష్,భాస్కర్ గౌడ్, లింగారెడ్డి గూడ అశోక్, ఖదీర్,సీతారాం, సుఖ్య నాయక్, రాందాస్ నాయక్,బసప్పా, నాగి సాయిలు, కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ప్రాణ త్యాగాలు వృథా పోలేదు

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్ నగర్‌లో ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి**

**సూర్యుడిలా వెలుగు పంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్**

**సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఘన నివాళులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 31:** గరిబీ హఠావో నినాదంతో దేశంలోని పేదల ఆకలి తీర్చిన ఘనత స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీకే దక్కుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కే చెన్నయ్య ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 1966లో ఇందిరాగాంధీ ప్రధానమంత్రి అయిన నాటికి దేశంలో ఆర్థిక మాంద్యం, పారిశ్రామిక ఉత్పత్తుల పతనం, ఎగుమతులు తగ్గడం, ఆహారధాన్యాల సంక్షోభం ఏర్పడ్డాయనీ, వీటితో పాటు బడ్జెట్ డెఫిసిట్ పెరగడం, విదేశీ ఆర్థిక సాయంపై ఎక్కువగా ఆధారపడటం వంటివే గాక 1962, 1965నాటి యుద్ధాలు, పాకిస్థాన్%-% చైనా కూటమి ఏర్పాటులో సైన్యంపై ఖర్చు పెంచడం వంటివీ జరిగాయన్నారు. వర్షాలు లేక కరువు ఏర్పడిందనీ ధరలు పెరిగాయనీ పాలనా ఖర్చులు తగ్గించుకోవడం వీలుపడలేదనీ అయినా, యుద్ధ ప్రాతిపదికన ఆహార ధాన్యాలు సేకరించి, ప్రజలకు పంచి, వారి ప్రాణాలు కాపాడగలిగారనీ ఇందిరాగాంధీ ధైర్య సాహసాలు మరే నాయకురాలు కనిపించవని అన్నారు. 'నా దేశం గొప్పది' అనే గర్వం ఆమెలో ప్రస్ఫుటంగా అగుపడేదనీ భారత్ ఎదగబోయే స్థాయిని అంచనా వేసుకుని ఉప్పొంగిపోయేవారన్నారు. అందుకే, దేశ ప్రాధాన్యాలు, దేశ గౌరవం కాపాడ్డంలో ఇందిర రాజీపడేవారు కాదనీ కొనియాడారు. బాడీగార్డ్స్ చేతుల్లో 1984 అక్టోబర్ 31న ఇందిర అస్తమించారనీ దేశం గొప్ప నాయకురాలిని కోల్పోయిందనీ బడుగు, మైనార్టీ ప్రజలంతా తమ 'అమ్మ'ను కోల్పోయినట్లుగా బాధపడ్డారనీ దేశాన్ని సమున్నతంగా నిలబెట్టిన ఇందిర చిరస్మరణీయురాలనీ శంకర్ నివాళులు అర్పించారు. **సర్దార్ వల్లభాయ్ పటేల్ కు ఎమ్మెల్యే శంకర్ ఘన నివాళి** భారత చరిత్రలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరు అనగానే మనకు గుర్తొచ్చేది ధృడమైన సంకల్పం, అచంచల నాయకత్వం, దేశ ఐక్యతకు ప్రాణం అర్పించిన వ్యక్తిత్వం అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. షాద్ నగర్ ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. 1875 అక్టోబర్ 31న గుజరాత్‌లోని నాడియార్ గ్రామంలో జన్మించిన ఆయన, న్యాయవృత్తిని చేపట్టినా, దేశ స్వాతంత్ర్య పోరాటమే తన జీవిత ధ్యేయంగా మలచుకున్నారు. మహాత్మా గాంధీ ప్రభావంతో ఆయన స్వాతంత్ర్య ఉద్యమంలో ముందుండి పాల్గొని, అనేక ప్రజా సంఘటనలకు పునాదులు వేశారు. వల్లభాయ్ పటేల్ జయంతి మనకు స్ఫూర్తిదాయక క్షణం. మనం ఆయన చూపిన ఐక్యత, కర్తవ్య బోధ, ధైర్య సాహస మార్గంలో నడవడం ద్వారానే నిజమైన దేశభక్తిని ప్రతిఫలింపజేయగలం అని ఎమ్మెల్యే శంకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఆగిర్యల కృష్ణ రెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చల్ల శ్రీకాంత్ రెడ్డి, జంగ నర్సింహులు, హరినాథ్ రెడ్డి, గూడ విరేష్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి వెంకట్ రాంరెడ్డి, కొత్తూరు కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నేతలు అగ్గనూర్ బస్వం, సురేష్ రెడ్డి, జాకరం చంద్ర శేఖర్, యెన్నం శ్రీధర్ రెడ్డి , గిరి యాదవ్, చంద్ర పాల్ రెడ్డి, కొప్పునూర్ ప్రవీణ్ త్రిప్పిశెట్టి కర్ణకర్, కొమ్ము కృష్ణ, బాధేపల్లి సిద్దార్థ, జాంగారి రవి, హైదర్ ఘోరీ, నెహ్రూ నాయక్, రాజు నాయక్, సుమన్ నాయక్, అన్వర్, అప్పరెడ్డిగూడ మల్లేష్,భాస్కర్ గౌడ్, లింగారెడ్డి గూడ అశోక్, ఖదీర్,సీతారాం, సుఖ్య నాయక్, రాందాస్ నాయక్, బసప్పా, నాగి సాయిలు, కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

---


# రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిలో నీటిని వెంటనే తొలగించాలి

**స్థానిక రైల్వే స్టేషన్ ముందు విద్యార్థులతో సిపిఎం,ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ధర్నా**

**ప్రజలు,ప్రయాణికులు,, విద్యార్థులు ఇబ్బంది పడుతున్న పట్టించుకోని రైల్వే అధికారులు**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు జల్లెల పెంటయ్య**



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 31:** రామన్నపేట పరిధిలో కొమ్మాయిగూడెం మరియు సిరిపురం రైల్వే అండర్ పాస్ వంతెన వద్ద వర్షం మూలంగా నిలిచిపోయిన నీటిని తొలగించి విద్యార్థులు గ్రామాల ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జిల్లాల పెంటయ్య, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం రైల్వే అధికారులను డిమాండ్ చేశారు. సిపిఎం ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు,తల్లిదండ్రులతో కలిసి స్థానిక రైల్వే స్టేషన్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం సంబంధిత అధికారి పీడబ్ల్యూ కృష్ణకు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే అధికారుల ముందు చూపు లేక అండర్పాస్ వే నిర్మాణం చేయగా వర్షాలు పడినప్పుడు నీళ్లు నిలిచిపోయి నిత్యం ప్రయాణికులు పోలేక రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గత రెండు రోజులుగా వడ్ల లారీ మధ్యలోనే ఆగిపోయి ప్రజలు సమస్య ఎదుర్కొంటున్నారని, స్థానిక మండల కేంద్రంలో ఉన్న పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు బస్సులు రాక తల్లిదండ్రులు ప్రతినిత్యం చుట్టూ తిరిగి వారి వెంటే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీని మూలంగా విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని అన్నారు. రైతులు పండించిన పంట కనీస మార్కెట్ కు చేర్చలేకపోతున్నారని. నిత్యం మండల కేంద్రానికి చౌటుప్పల్ కు వెళ్లే ప్రయాణికులు ప్రయాణాలు వాయిదా వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అనేకసార్లు విన్నవించిన రైల్వే అధికారులు పట్టించుకోవడంలేదని తమ రైళ్లకు 10 నిమిషాలు అంతరాయం కలిగిన వెంటనే స్పందించే రైల్వే అధికారులు గత పది రోజులుగా ప్రయాణికులు ప్రజలు ఇబ్బంది పడుతున్న ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. వెంటనే 7 హెచ్.పి నీటిని తొలగించి ప్రజల ప్రయాణాలకు ఇబ్బంది లేకుండా చూడాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ధర్నాకు స్పందించిన రైల్వే అధికారులు సమస్యను వెంటనే పరిష్కారం చేస్తామని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు అనంతరం ధర్నా విరమించడం జరిగింది. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బలుగూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు,డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు శానగొండ రామచంద్రం, మెట్టు శ్రవణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, శాఖ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, శానకొండ వెంకటేశ్వర్లు, అప్పం సురేందర్, నాగటి లక్ష్మణ్, ఆకిటి శ్రీను, ఉన్న దత్తాద్రి, కుమారస్వామి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

---

# ట్రాక్టర్ కిందపడి వ్యక్తి మృతి

**తొలి అక్షరం/బద్వేలు 31:-** అట్లూరు మండలంలోని కుమ్మరి వారి పల్లె చెందిన దగ్గుల అంజిరెడ్డి 65 సం కుమ్మరు వారి పల్లి నుండి ట్రాక్టర్ తోలుకొని చిన్న రాజు పల్లె పల్లెకు వరి నాటుకు ట్రాక్టర్ తో టిల్లర్ సేద్యము చేస్తుండగా తిరగబడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడు అంజిరెడ్డికి భార్య, ఒక కుమార్తె కలరు, ఈ సంఘటనపై స్థానికట్లూర రామకృష్ణ కేసు నమోదు చేసి పోస్టుమార్టకు బద్వేల్ పంపించారు.



---

# ఎకరాకు 50,000 కేటాయించండి: మొంథా తుఫాన్ బాధితులకు తక్షణ న్యాయం జరగాలి!



**నూరి మధుకర్ 'నష్టాన్ని పూడ్చే శక్తి ?10 వేలకు లేదు!'**

**తుళ్ళ వివేక్ హెచ్చరిక: కోతకు సిద్ధమైన పంటను ముంచేసిన మొంథా... పరిహారంపై పాలకులకే అల్టిమేటం**

**'రైతు లేనిదే రాజ్యం లేదు' : ?50 వేలు ఇస్తేనే న్యాయం అని బీఆర్ఎస్ నేతల అల్టిమేటం**

**రాజులకొత్తపల్లిలో బీఆర్ఎస్ మానవతా దృక్పథంతో వ్యవహరించాలని పాలకులకు హితబోధ**

**మధుకర్ డిమాండ్: కూలిన ఇళ్లకు కొత్త గృహాలు,**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ అక్టోబర్ 31:** మహబూబాబాద్ జిల్లా, నెల్లికుదురు మండలం, రాజులకొత్తపల్లి గ్రామాన్ని మొంథా తుఫాన్ కకావికలం చేసింది. భారీ వర్షాలు, వరదల ఉధృతికి రైతుల ఆరుకాలాల శ్రమ, చేతికొచ్చే బుక్క నోటికాడి నుంచే పారబోయబడింది. ఈ విపత్కర పరిస్థితిపై స్పందించిన బీఆర్ఎస్ నాయకులు... పరిహారం విషయంలో ప్రభుత్వం మొక్కుబడి వైఖరిని విడనాడాలని, ఎకరాకు కచ్చితంగా ?50,000 నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ90 శాతం పంట నేలపాలు... రైతుల కన్నీటిగాథ! కోత దశకు చేరుకున్న వరి, పత్తి, మొక్కజొన్న పంటలు తుఫాను ధాటికి 90 శాతం దెబ్బతిన్నాయని నాయకులు పేర్కొన్నారు. "ఇంతకాలం కష్టపడి, అప్పులు చేసి పండించిన పంటలు పది నిమిషాల వరదకే మట్టిపాలు కావడంతో రైతులు గుండె పగిలి ఏడుస్తున్నారు. ఇప్పుడు పంట కోసినా 25 శాతం కూడా దిగుబడి రాదు," అని యువ నాయకుడు తుళ్ళ వివేక్ ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చీ నూరి మధుకర్ మాట్లాడుతూ, "రైతు లేనిదే రాజ్యంలో సుభిక్షం ఉండదు. ప్రభుత్వం కేవలం 'రైతు లేనిదే రాజ్యం లేదు' అని నినాదాలు ఇవ్వడం కాదు, దాన్ని నిజం చేయాలి. ఎకరాకు పదివేలు అనేది మా రైతు కష్టానికి, నష్టానికి సరిపోదు. రైతుల పునరుద్ధరణకు, వారి అప్పుల భారాల్ని తగ్గించడానికి ఎకరాకు ?50 వేలు తక్షణమే చెల్లించాలి. ప్రభుత్వం ఆలస్యం చేయకుండా, రైతుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలి," చేశారు. **కొనుగోలు కేంద్రాలు, కొత్త ఇళ్లకు డిమాండ్** నష్టాన్ని అంచనా వేయడానికి మండల వ్యవసాయ అధికారి, ఏఈఓలు వెంటనే గ్రామాల్లో పర్యటించి, వాస్తవ నష్టాన్ని నివేదికలు పంపించాలని మధుకర్ కోరారు. అలాగే, తుఫాను వల్ల మండలంలో ఇండ్లు కూలిపోయిన బాధితులందరికీ వెంటనే కొత్త గృహాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పీఏసీఎస్ మరియు ఐకేపీ సెంటర్లలో ఉన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి, రైతుల వద్ద ఉన్న తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

---

## నాయక్ ఎమ్మెల్యే , మా ఊరిని పట్టించుకోండి!

# సమస్యలతో కూడిన ఫ్లెక్సీతో నిరసన!

**డాక్టర్ మురళి నాయక్‌కు సమస్యల చిట్టా చూపిన రాజులకొత్తపల్లి గ్రామ నేతలు**

**సమస్యల ఫ్లెక్సీ ప్రదర్శన: రాజులకొత్తపల్లి గ్రామ సమస్యలను వివరిస్తూ బీఆర్ఎస్ నాయకులు ఫ్లెక్సీ ప్రదర్శన.**

**మురళి నాయక్ పర్యటన: దెబ్బతిన్న రోడ్లు, పంట నష్టాన్ని పరిశీలించేందుకు వచ్చిన ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన గ్రామస్థులు.**

**ప్రధాన సమస్య: గత ఏడాది భారీ వర్షాలకు తెగిపోయిన రాజులకొత్తపల్లి పెద్ద చెరువుకు నేటికీ మరమ్మతులు లేకపోవడం.**

**రాకపోకలు బంద్: దెబ్బతిన్న లో-లెవల్ కల్వర్ట్ కారణంగా నిలిచిపోయిన రాకపోకలపై తీవ్ర ఆవేదన.**

**పరిహారం డిమాండ్: రైతులు కోల్పోయిన పంట నష్టాన్ని అంచనా వేసి, తక్షణమే పరిహారం చెల్లించాలని వినతి.**

**ఎమ్మెల్యే హామీ: గ్రామ సమస్యల పరిష్కారానికి త్వరలోనే కార్యాచరణ రూపొందిస్తానని డాక్టర్ మురళి నాయక్ హామీ**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ అక్టోబర్ 31:** "ఎమ్మెల్యే గారూ..! జరా మా ఊరును పట్టించుకోండి" అంటూ రాజులకొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు చీనూరి మధుకర్, యువ నాయకులు తూళ్ళ వివేక్ మరియు రైతులు కలిసి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ముందు వినూత్న నిరసన తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను వివరిస్తూ ప్రత్యేకంగా తయారు చేసిన ఫ్లెక్సీని, ఎమ్మెల్యే గ్రామానికి వచ్చి దెబ్బతిన్న రోడ్లను, పంటలను పరిశీలించే సమయంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా మధుకర్ మరియు వివేక్ మాట్లాడుతూ... గ్రామానికి తలమానికంగా, వేల ఎకరాలకు సాగునీరందించే రాజులకొత్తపల్లి పెద్ద చెరువు గత సంవత్సరం భారీ వర్షాలతో తెగిపోయి తీవ్ర నష్టం వాటిల్లినప్పటికీ నేటికీ మరమ్మతులకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక, నిత్యం ప్రయాణించే గ్రామ శివారులో గల లో-లెవల్ కల్వర్ట్ కూడా దెబ్బతిని రాకపోకలు పూర్తిగా బంద్ అయ్యాయని, ఈ విషయంలో ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన చెందారు. రైతులు తీవ్రంగా నష్టపోయిన పంట నష్టాన్ని వెంటనే అంచనా వేసి, పరిహారం చెల్లించాలని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్థానికుల సమస్యలను ఓపికగా విన్న ఎమ్మెల్యే మురళి నాయక్ స్పందిస్తూ... గ్రామాల్లో నెలకొన్న ఈ కీలక సమస్యలను పరిష్కరించేందుకు త్వరలోనే సమగ్ర కార్యాచరణ రూపొందిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా చెరువు మరమ్మతులు, కల్వర్ట్ పునర్నిర్మాణం, పంట నష్ట పరిహారం తదితర పలు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శీలం నగేష్, మహమ్మద్ షరీఫ్, బొల్లంపల్లి యాకయ్య తో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే హామీతో సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.